

అమరావతి : మూతపడిన అమరేశ్వరస్వామి దేవస్థాన రాజగోపురం తలుపులు

గ్రహణంతో ఆలయాల మూత

గ్రహణశుద్ధి అనంతరం నేటి ఉదయం నుంచి దర్శనాలు

కోటప్పకొండ(నరసరావుపేట రూరల్), అమరావతి, పెదకాకాని, తెనాలి అర్బన్, మంగళగిరి సిటీ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా జిల్లాలోని ప్రధాన ఆలయాలతోపాటు స్థానికంగా ఉన్న ఆలయాలను మూసేశారు. స్వామి అమ్మవార్లకు నివేదన అనంతరం ఆదివారం మధ్యాహ్నం అర్చకులు, ఆలయ సిబ్బంది, అధికారుల సమక్షంలో ఆలయాల గర్భాలయాలతో పాటు ప్రధాన ద్వారాలకు తాళాలు వేశారు. పెదకాకానిలోని మల్లేశ్వర స్వామి దేవస్థానం, తెనాలి వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, మంగళగిరిలోని లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఎగువ, దిగువ సన్నిధులతోపాటు ఉపాలయాలకు అర్చక స్వాములు కవాట బంధనం చేశారు. గ్రహణం విడిచాక శుద్ధి, పుణ్యాహవచనం చేసి నిత్యసేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. సోమవారం ఉదయం నుంచి స్వామి, అమ్మవార్ల దర్శనాలకు భక్తులను అనుమతి స్తామని అర్చకులు, అధికారులు ప్రకటించారు.

- ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండలోని త్రికోటేశ్వరస్వామి వారికి సోమవారం ఉదయం 9 గంటల నుంచి నిత్య అభిషేకాలు, కైంకర్యాలు యథావిధిగా జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ తెలిపారు.
- అమరావతిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాలచాముండికా సమేత అమరేశ్వర స్వామి ఆలయంలో సంప్రోక్షణ అనం తరం సోమవారం ఉదయం 8 గంటలకు స్వామివారి దర్శనానికి భక్తులను అనుమతించనున్నారు.



పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలో మూసివేసిన ప్రధాన ద్వారం



మంగళగిరి నృసింహస్వామి దేవస్థానంలో గర్భాలయం ద్వారాన్ని మూసివేసిన అర్చకులు



నరసరావుపేట : కోటప్పకొండ ఆలయం..



తెనాలి : వైకుంఠపురం గర్భాలయాన్ని మూసివేస్తున్న అర్చకులు

రాజుపాలెంలో విజృంభిస్తున్న జ్వరాలు

రాజుపాలెం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అడుగంటిన పారిశుధ్యంతో రాజుపాలెం మండలంలో పలు గ్రామాల్లో జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఆస్పత్రులు రోగులతో కిక్కిరిసిపోతున్నాయి. నెల రోజుల వ్యవధిలో మండలంలో 12 మంది డెంగీ, టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాల బారిన పడ్డారని సమాచారం. వైరల్ జ్వరాలు విజృంభిస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జ్వర బాధితుల్లో రక్తకణాల సంఖ్య క్షీణించడంతో మ రింత ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో పారిశుధ్య లోపం, అపరిశుభ్రత కారణంగా దోమలు వృద్ధి చెంది జ్వరాలు ప్రబలుతున్నాయి. పంచాయతీల్లో పాలకులు, అధికారుల మధ్య సమన్వయ లోపంతో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. రాజుపాలెం ఇందిరా జయంతికాలనీలో వేంకటేశ్వరస్వామి బజారులో మురుగునీరు ఇళ్ల ముందు నిల్వ ఉంది. దేవరంపాడు. బలిజేపల్లి, నెమలిపురి, కోటనెమలిపురి తదితర గ్రామాల్లో మురుగు రోడ్లపైనే ప్రవహిస్తోంది. దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టడం లేదు.



జ్వరంతో మంచం పట్టిన మహిళ

వెంకన్న వైభోగం

- రూ.107 కోట్లతో టీటీడీ ఆలయ విస్తరణ
- మూడు ప్యాకేజీలుగా పనులకు టెండర్లు
- మలిదశలో రూ.50 కోట్లతో మౌలిక సదుపాయాలు

(ఆంధ్రజ్యోతి, మంగళగిరి)

ఏపీ రాజధాని అమరావతిలో వెంకన్న వైభోగం పరిఢవిల్లనున్నది. అమరావతిలో తిరుమలను సాక్షాత్కరింపజేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష నెరవేరనున్నది. ఈ దిశగా వెంకటపాలెంలో ఆలయాభివృద్ధికి టీటీడీ చర్యలు తీసుకుంటోంది. గత టీడీపీ ప్రభుత్వం 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.150 కోట్లతో దివ్యమందిర నిర్మాణానికి 2019 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. అయితే వైసీపీ ప్రభుత్వం దానికి తూట్లు పొడిచి కేవలం రూ.30 కోట్లతో మమ అనిపించేలా ఆలయాన్ని నిర్మింపచేసింది. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వెంకన్న ఆలయ నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఏడేళ్ల క్రితం అనుకున్నదానికన్నా మిన్నగా మరింత అద్భుతంగా ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టింది. రూ.185 కోట్లతో ఆలయ విస్తరణ పనులను చేపడతామని గత మార్చిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆలయాభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ కోసం డీపీఆర్ తయారుచేయించి ఆ ప్రకారం విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతానికి రూ.107.54 కోట్లతో వెంకటపాలెంలో వెంకన్న ఆలయ విస్తరణ పనులను చేపడుతున్నారు. ఈ పనులకు సంబంధించి మూడు వేర్వేరు టెండర్లను టీటీడీ తాజాగా పిలిచింది. త్వరలో యాత్రికుల సౌకర్యార్థం రూ.50 కోట్లకు పైగా వ్యయంతో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కూడా టీటీడీ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇందులో అన్నదాన భవనం, అర్చకులు, సిబ్బంది నివాసగృహాలు, భక్తుల కోసం

(మిగతా 7లో)



మాస్టర్‌ప్లాన్ ప్రకారం వెంకటపాలెంలో శ్రీనివాసుని ఆలయ సుందర దృశ్యం

ప్యాకేజీలు.. పనులు

తొలి ప్యాకేజీ: రూ.36.99 కోట్లతో ఏడంతస్తుల మహా రాజగోపురం, అద్దాల మండపం, ఆర్జిత సేవా మండపం, వాహనశాల, రాధ మండపం, ఆంజనేయస్వామి మందిరం, కల్యాణ పుష్కరిణి, లోపలి, వెలుపలి ప్రాకారాలలో ఫ్లోరింగ్ పనులను చేపడతారు.

రెండో ప్యారేజీ: రూ.35.20 కోట్లతో దక్షిణప్రాంత మాడవీధి, అప్రోచ్ రోడ్లు, ఉత్సవ, కల్యాణోత్సవ మండపాలు, వెలుపలి దక్షిణ ప్రాకారం, ఐదంతస్తుల గోపుర నిర్మాణాలను చేపడతారు.

మూడో ప్యాకేజీ: రూ.35.35 కోట్లతో వెలుపలి ఉత్తర ప్రాకారం, మరో ఉత్సవ మండపం, ఉత్తరం వైపు మాడవీధి, రెండు గోపుర నిర్మాణాలను(ఐదంతస్తులు) చేపడతారు.

4,171 టన్నుల యూరియా నిల్వలు

- జిల్లాలో ఇప్పటికి 30,052 టన్నులు విక్రయం
- విక్రయాలపై కలెక్టర్ అరుణ్‌బాబు నిరంతరం సమీక్ష
- లక్ష బస్తాల యూరియాను అదనంగా కొనుగోలు చేసిన రైతులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

రైతుల ఆందోళనలు.. అవసరానికి మించి కొనుగోళ్ల నేపథ్యంలో జిల్లాలో 4,171 టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయి. 20వ తేదీ కల్లా మరో 2,500 టన్నుల యూరియా నిల్వలు జిల్లాకు రానున్నాయని వ్యవసాయ శాఖ జేడీ జగ్గారావు తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో 34,556 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఇప్పటి వరకు 36,618 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయినట్లు వ్యవసాయ శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు 30,052 టన్నుల విక్రయాలు జరిగాయి. రోజుకు 600 నుంచి 750 టన్నుల వరకు విక్రయాలు జరుగుతున్నాయి. తాజాగా 1000 టన్నుల యూరియా నిల్వలు వచ్చాయని జేడీ తెలిపారు. 20వ తేదీ లోపు మరో 1500 టన్నులు వస్తాయని చెప్పారు. జిల్లాలో గత ఏడాది లేని యూరియా సమస్య ఈ ఏడాది ఉత్పన్నమవడంతో విక్రయాలపై అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. విక్రయాలపై కలెక్టర్ అరుణ్‌బాబు నిరంతరం సమీక్షిస్తున్నారు. వ్యవసాయశాఖ జేడీ నేతృత్వంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జేడీ తెలిపారు.

అవసరానికి మించి కొనుగోళ్లు..

ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తి, మిరప, కంది, మొక్కజొన్న పంటలు ప్రధానంగా సాగు చేస్తారు. వ్యవసాయ శాఖ సూచించినట్లు ఎరువుల వినియోగం జరగడంలేదు. పంటల సాగుకు, యూరియా విక్రయాలకు పొంతన కుదరడంలేదు. లక్ష్యాలను మించి రైతులు యూరియా కొనుగోలు చేస్తుండటంతో సమస్యలు తలెత్తుతున్నాయి. వరిలో ఎకరాకు రెండు బస్తాలు వినియోగించాలని వ్యవసాయశాఖ సూచిస్తుండగా రైతులు మూడు బస్తాల వినియోగిస్తున్నారు. పత్తికి ఎకరాకు 90 కేజీలు వినియోగించాల్సి ఉండగా దాదాపు మూడు బస్తాలు వినియోగిస్తున్నారు. మొక్కజొన్నకు ఎకరాకు రెండున్నర బస్తాలు వినియోగించాల్సి ఉండగా ఆరు బస్తాల వరకు వాడుతున్నారు. కందికి ఎకరాకు రెండు బస్తాలు, మిరపకు ఆరు బస్తాల వరకు వాడుతున్నారు. యూరియా వినియోగం అంచనాలను మించిపోతోంది. దీంతో లక్ష్యాలకు మించి యూరియా సరఫరా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికి 7,32,360 బస్తాల యూరియా జిల్లాకు సరఫరా కాగా 6,01,040 బస్తాలను విక్రయించారు. 2.55 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా ఎకరాకు రెండు బస్తాలు చొప్పున వినియోగించినా 5.12 లక్షల బస్తాలు సరిపోతాయి. అయితే దాదాపు లక్ష బస్తాల యూరియాను అవసరానికి మించి రైతులు కొనుగోలు చేసి నిల్వ చేసినట్లు అధికారులు చెబుతున్నారు.



యూరియా బస్తాలు

ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

- గురజాల ఆస్పత్రిలో డీసీహెచ్‌ఎస్ ప్రసూన తనిఖీ

గురజాలటౌన్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా ఆస్పత్రుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా డీసీహెచ్‌ఎస్ ప్రసూన వైద్యాధికారులను ఆదేశించారు. ఆదివారం గురజాల ప్రభుత్వ ఆస్పత్రిని ఆమె తనిఖీ చేశారు. వైద్యశాల మొత్తం తిరిగి చెత్త సేకరణ, మురుగు, మరుగుదొడ్ల నిర్వహణ, వ్యర్థాలకు వినియోగించే డబ్బాలను పరిశీలించారు. వార్డులో ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నామని గర్భిణులు ఫిర్యాదు చేయడంతో రెండు ఏసీలు ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్ డాక్టర్ ఏడుకొండలుకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాస్థాయిలో అవార్డుల కోసం తనిఖీ చేపట్టామన్నారు. జిల్లాలోని అన్ని సామాజిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

మూడు దశాబ్దాలకు బస్సు

- వినుకొండ నుంచి పలు పల్లెలకు ఆర్టీసీ

నూజెండ్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మూడు దశాబ్దాలుగా మండలంలోని పలు పల్లెలకు ఆర్టీసీ బస్సుల సౌకర్యం లేదు. ఏళ్లుగా గ్రామస్థులకు సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో వినుకొండ నుంచి జంగాలపల్లి, గొల్లపాలెం, తలార్లపల్లి, దాట్లవారిపాలెం, కమ్మవారిపాలెం, నూజెండ్ల వరకు బస్సును ఏర్పాటు చేయాలని ఇటీవల దాట్లవారిపాలెం టీడీపీ నాయకుడు అళ్ల గురవారెడ్డి గ్రామస్థులతో కలిసి చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులకు వినతిపత్రం అందించారు. జీవీ ఆదేశాలతో ఆయా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ సూపరింటెండెంట్ ధనలక్ష్మి ఆదివారం ట్రయల్‌రన్ నిర్వహించారు. 30 ఏళ్ల తర్వాత తమ గ్రామం నుంచి నూజెండ్లకు బస్సు రావడంపై తలార్లపల్లివాసులు హర్షం వ్యక్తం చేశారు.



ఆర్టీసీ అధికారులతో టీడీపీ నాయకులు



డ్వాక్రాలకు.. డ్రోన్లు

- సాగులో సంఘాల భాగస్వామ్యం
- నమోదీదీ పథకం ద్వారా ప్రోత్సాహం
- రాయితీపై డ్రోన్లు అందించనున్న ప్రభుత్వం
- మహిళలకు ఆదాయం పెంచే దిశగా చర్యలు
- తొలి దశలో మూడు జిల్లాల్లో 200 వరకు ఆమోదం
- మండలానికి రెండు సంఘాలకు అందించేలా కార్యాచరణ

(వినుకొండ, ఆంధ్రజ్యోతి)

సాగు.. సాంకేతికతను సంతరించుకుంటోంది. సంప్రదాయ వ్యవసాయ విధానాన్ని యంత్రాల వినియోగంతో ఆధునిక వ్యవసాయం అధిగమించింది. కూలీల కొరత.. కూలి భారాల్ని తగ్గిస్తూ కొత్త పుంతలు తొక్కుతోంది. ఈ క్రమంలో వ్యవసాయంలో డ్రోన్ల వాడకాన్ని విరివిగా పెంచడానికి ఇప్పటికే ప్రభుత్వం పక్కా ప్రణాళికతో అడుగులేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇప్పటికే గ్రామాల్లో రైతు గ్రూపులకు రాయితీపై డ్రోన్లు పంపిణీ చేపట్టింది. వీటిని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టగా ఇందులో రాష్ట్రం కూడా ఇతోధికంగా సాయం అందించనుంది. యాంత్రీకరణను ప్రోత్సహించడంతో పాటు ఇందులో డ్వాక్రా సంఘాలకు కూడా భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశంతో కేంద్రం నమోదీదీ పథకానికి అంకురార్పణ చేసింది. డ్వాక్రా సంఘాలకు కానీ వ్యక్తిగతంగా మహిళలకు రాయితీపై డ్రోన్లు అందించి వారి ఆదాయ మార్గాలను మెరుగుపరచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి డ్వాక్రా సంఘాలను దరఖాస్తులు ఆహ్వానించే ప్రక్రియ రెండు నెలల క్రితమే డీఆర్‌డీఏ మొదలు పెట్టింది. తొలి దశలో భాగంగా మండలానికి కనీసం రెండు సంఘాలకు డ్రోన్లు అందించేలా కా ర్యాచరణ రూపొందించింది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో దాదాపు 400 దరఖాస్తులు రాయితీ డ్రోన్ల కోసం డ్వాక్రా సంఘాల మహి ళల నుంచి రాగా నిబంధనల ప్రకారం 200 మంది అర్హత సాధించారు. వీరందరికీ త్వరలోనే రాయితీపై డ్రోన్లు

(మిగతా 7లో)

80 శాతం రాయితీ.. రూ.2 కోట్ల లబ్ధి

రాయితీపై అందించే ఒక్కో డ్రోన్ వ్యయం దాదాపు రూ.10.50 లక్షలు కాగా ఇందులో 80 శాతం రాయితీ నమోదీదీ పథకం ద్వారా డ్వాక్రా సంఘాలకు అందనుంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో 200 డ్రోన్లను తొలి దశలో అందించడానికి కసరత్తు చేస్తున్నారు. రాయితీ ద్వారా డ్వాక్రా సంఘాలకు రూ.2 కోట్ల వరకు లబ్ధి అందనుంది. రెండేళ్ల వ్యవధిలో మూడు జిల్లాల పరిధిలో కనీసం 10,000 డ్వాక్రా సంఘాలను నమోదీదీ పథకం రాయితీ ఫలాలు అందనున్నాయి. ఈ మేరకు డీఆర్‌డీఏకు ఆదేశాలు అందినట్లు సమాచారం.

బిట్స్ లా స్కూల్ అడ్మిషన్స్

ముంబాయిలోని బిట్స్ లా స్కూల్‌లో 2026 విద్యాసంవత్సరానికి సంబంధించి ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీఏ ఎల్‌ఎల్‌బీ(ఆనర్స్), బీబీఏ ఎల్‌ఎల్‌బి(ఆనర్స్)లో అడ్మిషన్స్ కోసం నోటిఫికేషన్ వెలువడింది. ఈ కోర్సులకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం ఉందని సంస్థ వెబ్‌సైట్ పేర్కొంది. టెక్నాలజీ అండ్ మీడియా లా, కార్పొరేట్ అండ్ ఫైనాన్షియల్ లా, ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ స్పోర్ట్స్ లా, ఆల్టర్నేట్ డిస్ప్యూట్ రిజల్యూషన్, అండ్ మీడియేషన్ అనే స్పెషలైజేషన్లు ఇందులో ఉన్నాయి.

బీఏ ఎల్‌ఎల్‌బీ(ఆనర్స్) 120 సీట్లు,
బీబీఏ ఎల్‌ఎల్‌బి(ఆనర్స్) 60 సీట్లు
మొత్తం 180

అర్హత: కనీసం 45 శాతం మార్కులతో ఇంటర్ పూర్తిచేసి ఉండాలి. అలాగే క్లాట్/ఏఐఎల్ఈటీ/స్లాట్/ఎల్‌నాట్/బిట్స్ లాట్ లో స్కోరు సాధించి ఉండాలి. ఎక్స్‌ట్రా కరిక్యులర్ ఎచీవ్‌మెంట్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
ఎంట్రెన్స్: పరీక్ష ఆన్‌లైన్‌లో జరుగుతుంది. 70 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలకు 60 నిమిషాల్లో సమాధానాలను గుర్తించాలి. నెగెటివ్ మార్కింగ్ లేదు. రీజనింగ్ ఎబిలిటీ, వెర్బల్ ఎబిలిటీ, కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ తదితరాలపై ప్రశ్నలు ఉంటాయి.
ఫీజు: కాలేజీ ఫీజు రూ.7,37,100/-, హాస్టల్ ఫీజు 3,27,600/-.(కాలేజీలో స్కాలర్‌షిప్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.
చివరి తేదీ: 2026 జనవరి 6
క్లాసులు ప్రారంభం: 2026 జూలై
వెబ్‌సైట్: www.bitslawschool.edu.in



గ్రామీణ బ్యాంకుల్లో పోస్టులకు
ఐబీపీఎస్ నోటిఫికేషన్

దేశ వ్యాప్తంగా ఉన్న ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో క్లర్క్, ఆఫీసర్ల నియామకాల కోసం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్(ఐబీపీఎస్) నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా మొత్తం 13,217 ఖాళీలు భర్తీ చేయనున్నారు. ఇందులో తెలంగాణలో 798 పోస్టులు(450 ఆఫీస్ అసిస్టెంట్లు, 348 ఆఫీసర్లు), ఏపీలో 152(150 ఆఫీస్ అసిస్టెంట్, 2 ఆఫీసర్) పోస్టులు ఉన్నాయి.

పేరు	పోస్టులు
ఆఫీస్ అసిస్టెంట్స్	7972
ఆఫీసర్ స్కేల్-1(అసిస్టెంట్ మేనేజర్)	3907
స్కేల్ 2, స్కేల్ 3	1338

(ఈ స్కేల్ 2, స్కేల్ 3లో అగ్రికల్చర్ ఆఫీసర్, లా ఆఫీసర్, సీఏ, ఐటీ, జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్, మార్కెటింగ్ ఆఫీసర్, ట్రెజరీ మేనేజర్ తదితరాలు ఉన్నాయి).

వయస్సు: ఆఫీస్ అసిస్టెంట్‌కు 18-25 ఏళ్లు, ఆఫీసర్ స్కేల్-1కు 18-30 ఏళ్లు, ఆఫీసర్ స్కేల్-2కు 21-32 ఏళ్లు, ఆఫీసర్ స్కేల్-1కు 21-40 ఏళ్లు ఉండాలి. సరైన కటాఫ్ డేట్స్ కోసం నోటిఫికేషన్ చూడవచ్చు.
ఎంపిక విధానం: ప్రిలిమినరీ, మెయిన్స్, ఇంటర్వ్యూ(కొన్ని పోస్టులకు ఇంటర్వ్యూ లేదు) ద్వారా ఎంపిక జరుగుతుంది. మల్టీ పర్పస్ అసిస్టెంట్ ప్రిలిమినరీ పరీక్షలో రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీపై 80 మార్కులకు, 80 ప్రశ్నలు ఉంటాయి. వీటికి 45 నిమిషాల్లో సమాధానాలు గుర్తించాల్సి ఉంటుంది. ఆఫీసర్ ప్రిలిమినరీ పరీక్షలో రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 80 మార్కులకు, 80 ప్రశ్నలు ఉంటాయి. వీటికి 45 నిమిషాల్లో సమాధానాలు గుర్తించాల్సి ఉంటుంది. మెయిన్‌లో రీజనింగ్, కంప్యూటర్ నాలెడ్జ్, జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, న్యూమరికల్ ఎబిలిటీ, క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ తదితరాలపై ప్రశ్నలు ఉంటాయి.
పరీక్ష: 2025 నవంబర్/డిసెంబర్‌లో ప్రిలిమ్స్, 2025 డిసెంబర్ /2006 జనవరిలో మెయిన్స్ ఉంటుంది.
చివరి తేదీ: 2025 సెప్టెంబర్ 29 **వెబ్‌సైట్:** https://ibps.in/



Schaeffler India Social Innovator Fellowship Program 2025

Description: Schaeffler India invites applications from individuals aged 18 to 35 who are building innovative, sustainable solutions with the potential to create meaningful social impact across India.
Eligibility: Applicants must be Indian residents aged 18 to 35 years as of 1st July 2025. The fellowship is open to early-stage start-ups or NGOs with a working prototype ready for implementation.
Prizes & Rewards: Exclusive mentorship at IIMA Ventures, IIM Ahmedabad, paired with an inspiring fellowship grant and access to extensive networking opportunities.
Last Date to Apply: 15-09-2025
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/SIA4

Infosys Foundation STEM Stars Scholarship Program

Description: An initiative of Infosys Foundation to support female students in India who aspire to pursue undergraduate degrees in STEM (Science, Technology, Engineering, Mathematics) disciplines.
Eligibility: The applicants must be female students from India.
- They should have successfully completed their Class 12 examinations.
- Eligible students include those enrolled in the first year of undergraduate STEM courses at recognised NIRF-accredited institutions. Additionally, second-year B.Arch students and those pursuing five-year Integrated or Dual Degree programs are also welcome to apply.
- Female students intending to pursue engineering and medical courses in government colleges not listed in the NIRF rankings are also eligible to apply.
- The annual family income of the applicants must not exceed 8,00,000.

Prizes & Rewards: The selected candidates will receive a scholarship of up to 1,00,000 per annum, covering actual expenses, for the duration of the course.
Last Date to Apply: 15-09-2025
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/ISTS3
buddy4study.com

ఇండియన్ నేవీలో ఎస్ఎస్‌సీ ఆఫీసర్లు

మొత్తం ఖాళీలు 260

ఇండియన్ నేషనల్ అకాడమీ(ఐఎన్ఏ) నుంచి షార్ట్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ వెలువడింది. 2026 జూన్‌లో ప్రారంభమయ్యే ఈ కోర్సుకు అవివాహితులైన పురుష, మహిళా అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.
కోర్సు వివరాలు: షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్, 2025

బ్రాంచి వివరాలు:
- ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్(జీఎస్(ఎక్స్)/హైడ్రో కేడర్): **57**
- పైలెట్: **24**
- నేవల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్: **20**
- ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్: **20**
- లాజిస్టిక్స్: **10**
- నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్: **20 పోస్టులు**
- లా: **2**
- ఎడ్యుకేషన్: **15**
- ఇంజనీరింగ్ బ్రాంచ్(జనరల్ సర్వీస్) **36**
- ఎలక్ట్రికల్ బ్రాంచ్(జనరల్ సర్వీస్) **40**
- నేవల్ కన్‌స్ట్రక్టర్: **16**

అర్హత: పోస్టును బట్టి సంబంధిత బ్రాంచీలో బీఎస్సీ, బీకాం, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ, లా,పీజీ, పీజీ డిప్లొమా ఉండాలి. అభ్యర్థులకు నోటిఫికేషన్‌లో పేర్కొన్న శారీరక, వైద్య ప్రమాణాలు ఉండాలి.
వయస్సు: 2001 జూలై 2 నుంచి 2007 జనవరి 1 లోపు జన్మించి ఉండాలి.
చివరి తేదీ: 2025 సెప్టెంబర్ 8.
వెబ్‌సైట్: https://www.joinindiannavy.gov.in/



బీహెచ్ఈఎల్‌లో గ్రేడ్-4 ఉద్యోగాలు

మొత్తం ఖాళీలు 515

భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్(బీహెచ్ఈఎల్)లోని హైదరాబాద్, విశాఖపట్నం సహా దేశ వ్యాప్తంగా ఉన్న 11 యూనిట్లలోని 515 ఆర్టిసన్ గ్రేడ్-4 పోస్టుల భర్తీకి దరఖాస్తులను కోరుతోంది. (ఫిట్టర్ 176, వెల్డర్ 97, టర్నర్ 51, మెషినిస్ట్ 104, ఎలక్ట్రీషియన్ 65, ఎలక్ట్రానిక్ మెకానిక్ 18, ఫౌండ్రీమన్ 4)
చివరి తేదీ: 2025 సెప్టెంబర్ 12
అర్హత: పదో తరగతితోపాటు ఐటీఐ/ సమాన అర్హత ఉండాలి.
వయస్సు: 2025 జూన్ 1 నాటికి జనరల్/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 27 సంవత్సరాలు, ఓబీసీ వారికి 30, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 32 మించి ఉండకూడదు. సంబంధిత ట్రేడ్ అనుభవం ఉంటే వయోపరిమితిలో ఏడు సంవత్సరాల సడలింపు ఉంటుంది.
వెబ్‌సైట్: https://careers.bhel.in

ఎల్ఐసీలో అప్రెంటిస్‌షిప్


ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్‌లో తెలంగాణ, ఏపీ సహా వివిధ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న అప్రెంటిస్ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నారు. అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి.
చివరి తేదీ: 2025 సెప్టెంబర్ 22
వెబ్‌సైట్: www.lichousing.com/careers

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ 2025

ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌ను ప్రారంభించింది. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదువుకునే పేద విద్యార్థులను ప్రోత్సహించడం ఈ స్కీమ్ ఉద్దేశం. ఆంధ్రప్రదేశ్ డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్(ఏపీ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) విభాగం దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పథకం కింద పరీక్ష నిర్వహించి, ఎంపికైన అభ్యర్థులకు స్కాలర్‌షిప్ అందిస్తారు. దేశ వ్యాప్తంగా లక్ష మందికి ఈ ప్రోత్సాహకాన్ని అందిస్తారు. అందులో ఆంధ్రప్రదేశ్‌కి 4087 స్కాలర్‌షిప్‌లను కేటాయించారు ప్రభుత్వ/ స్థానిక సంస్థలు/ మున్సిపల్/ ఎయిడెడ్ పాఠశాలలు/ మోడల్ పాఠశాలలు చదివే విద్యార్థులు అర్హత పరీక్ష రాయవచ్చు. రెసిడెన్షియల్ విద్యార్థులు అర్హులు కారు.
ఆర్థిక ప్రోత్సాహం: ఈ పథకానికి ఎంపికైన వారికి నెలకు వేయి చొప్పున ఏడాదికి మొత్తం 12,000/- రూపాయలు అందిస్తారు. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ పూర్తి చేసే వరకు నాలుగు సంవత్సరాలు ఈ ఉపకార వేతనం లభిస్తుంది.
అర్హత: ఏడో తరగతిలో 55 శాతం మార్కులు పొంది ఉండాలి. తుది ఎంపిక సమయానికి ఎనిమిదో తరగతిలో 55 శాతం మార్కులు సాధించి ఉండాలి. విద్యార్థి కుటుంబ వార్షిక ఆదాయం 3,50,000/- రూపాయలకు మించి ఉండకూడదు.
దరఖాస్తు: రాష్ట్ర ప్రభుత్వ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డ్ వైబ్‌సైట్ ద్వారా ఆయా స్కూల్స్ ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించాలి. తర్వాత దరఖాస్తుల ప్రింటౌట్, ధ్రువీకరణ పత్రాలను డీఈవోలకు పంపాలి. ఓసీ/బీసీ విద్యార్థులకు పరీక్ష ఫీజు రూ.100/-, ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు రూ.50/- ఉంటుంది.
చివరి తేదీ: 2025 సెప్టెంబర్ 30 **వెబ్‌సైట్:** www.bse.ap.gov.in/

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

ఉత్కంఠకు లోనయ్యా
– ఇమ్రాన్ హష్మీ



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా సుజిత్ దర్శకత్వంలో 'ఓజీ' అనే చిత్రం తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. గ్యాంగ్‌స్టర్ డ్రామా నేపథ్యంలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బేనర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఈనెల 25న ప్రపంచ వ్యాప్తంగా తెలుగుతో పాటు పలు భారతీయ భాషల్లో విడుదల కానుంది. కాగా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఈ చిత్రం ద్వారా తొలిసారిగా తెలుగు ప్రేక్షకులను పలకరించనున్నారు. ఇందులో ఆయన ప్రతినాయకుడి పాత్రలో కనిపించబోతున్నారు. కాగా, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఇమ్రాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సినిమా కోసం నన్ను సంప్రదించినప్పుడు ఉత్కంఠకు లోనయ్యా. ఇది నాకు తెలుగులో తొలి సినిమా. సూపర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో కలసి తెరను పంచుకోవడం కంటే గొప్ప విషయం ఇంకేముంటుంది. పవన్ కల్యాణ్, చిత్ర దర్శకుడు సుజిత్‌తో కలసి పనిచేయడం అద్భుతమైన అనుభవం' అని చెప్పారు.

నయన్‌తో డ్యూయెట్





చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. నయనతార కథానాయిక. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయి. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది. నేటి నుంచి హైదరాబాద్‌లో చిరంజీవి, నయనతారాపై ఓ పాటను చిత్రీకరించనున్నట్లు యూనిట్ తెలిపింది. ఈ గీతానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, డ్యాన్స్ మాస్టర్ విజయ్ పోలంకి నృత్య రీతులు సమకూర్చుతున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఊహకందని మలుపులతో...



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమా పరమేశ్వరన్ జంటగా నటించిన చిత్రం 'కిష్కింధపురి'. కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వంలో సాహు గారపాటి నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచింది. ఈ సందర్భంగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ 'ఇప్పటివరకూ ప్రేక్షకులు చాలా హారర్ సినిమాలు చూసి ఉంటారు. కానీ 'కిష్కింధపురి' చాలా ప్రత్యేకం. థ్రిల్లింగ్ అంశాలతో ఊహకందని మలుపులతో సాగుతుంది. విజువల్ ఎఫెక్ట్స్ అద్భుతంగా వచ్చాయి' అని అన్నారు. అనుపమా పరమేశ్వరన్ మాట్లాడుతూ 'నాకు చిన్నప్పటి నుంచి హారర్ చిత్రాలంటే చాలా ఇష్టం. 'కిష్కింధపురి' ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతిని ఇస్తుంది. హారర్ ఎలిమెంట్స్ అబ్బురపరుస్తాయి' అని చెప్పారు.

బిగ్‌బాస్ 9 ప్రారంభం




బుల్లితెర ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న టెలివిజన్ రియాలిటీ షో 'బిగ్‌బాస్ సీజన్ 9' ఆదివారం ప్రారంభమైంది. ఈ సీజన్ ఊహకందని మార్పులు, ఊహించని మలుపులతో ఉండబోతోందని వ్యాఖ్యాత నాగార్జున అన్నారు. ఈసారి సెలబ్రిటీలతో పాటు సామాన్యులకూ సమాన అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపిక చేసిన కంటెస్టెంట్లను ప్రేక్షకులకు పరిచయం చేశారు.

ఈ సీజన్ కంటెస్టెంట్లు

1. కన్నడ నటి తనూజ పుట్టస్వామి	సెలబ్రిటీ
2. హీరోయిన్ ఫ్లోరా సైనీ(ఆశా సైనీ)	సెలబ్రిటీ
3. కల్యాణ్ పడాల	సామాన్యుడు
4. 'జబర్దస్త్' ఇమ్మాన్యుయేల్	సెలబ్రిటీ
5. కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ	సెలబ్రిటీ
6. హరిత హరీశ్(మాస్క్ మెన్)	సామాన్యుడు
7. నటుడు భరణి	సెలబ్రిటీ
8. నటి, యాంకర్ రీతూ చౌదరి	సెలబ్రిటీ
9. డిమాన్ పవన్	సామాన్యుడు
10. నటి సంజన గల్రానీ	సెలబ్రిటీ
11. గాయకుడు రాము రాథోడ్	సెలబ్రిటీ
12. శ్రీజ దమ్ము	సామాన్యురాలు
13. హాస్య నటుడు సుమన్ శెట్టి	సెలబ్రిటీ
14. ప్రియ శెట్టి	ఆడియెన్స్ పోల్
15. మర్యాద మనీశ్	ప్రత్యేక ఎంపిక

గాయకుడిగా ప్రకాశ్ రాజ్



ఇప్పటి వరకు వెండి తెరపై తన విలక్షణ నటనతో మెప్పించిన ప్రకాశ్ రాజ్ ఇప్పుడు గాయకుడిగా కూడా అలరించబోతున్నారు. ఇందుకోసం ఆయన తన బృందంతో కలసి శ్రీలంక చేరుకున్నారు. ఇక్కడి క్యాండీ నగరంలో ఈనెల 8, 9 తేదీల్లో నిర్వహిస్తోన్న 'నియేలిని గ్లోబల్ సమ్మిట్‌'లో ప్రకాశ్ రాజ్ పాల్గొంటున్నారు. ఈ సదస్సుకు 102 దేశాలకు చెందిన పౌర సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, శాస్త్రవేత్తలు సుమారు 500 మంది హాజరవుతున్నారు. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ఆహారభద్రత, వ్యవసాయ రంగంలో సంక్షోభంపై ప్రముఖంగా చర్చించనున్నారు. ఈ సదస్సుకు సంఘీభావంగా 'సాంగ్స్ ఆఫ్ రెసిలియన్స్' పేరుతో నిర్వహించనున్న కచేరీలో ప్రకాశ్ రాజ్ తన బృందంతో కలసి స్వయంగా కవితాగానం చేయనున్నారు.

అద్భుతమైన ప్రయాణమిది


రాశీ ఖన్నా

'కెమెరాలు ఆగిపోయిన తర్వాత కూడా మరచిపోలేని కథలు ఉంటాయి. 'తెలుసు కదా' అలాంటి కథల్లో ఒకటి. అద్భుతమైన అనుభవాలన్నీ కలగలసిన ప్రయాణమిది' అని అన్నారు కథానాయిక రాశీ ఖన్నా. సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నీరజా కోన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'తెలుసు కదా'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. సినిమా దీపావళి కానుకగా అక్టోబరు 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా తన షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న రాశీ ఖన్నా ఈ చిత్రానికి సంబంధించిన అనుభవాలు పంచుకుంటూ 'ఈ ప్రయాణంలో నాతో నడిచిన చిత్రబృందానికి కృతజ్ఞతలు. మేము సృష్టించిన ఈ ప్రపంచంలోకి మీరు అడుగుపెట్టే రోజు కోసం ఎదురుచూస్తున్నాను. మీకు అద్భుతమైన అనుభూతిని ఇస్తుందీ చిత్రం' అని అన్నారు.

మిరాయ్ ప్రేక్షకులను మెప్పిస్తుంది


ధ్రువ సర్జా

తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన సూపర్‌హీరో చిత్రం 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. మంచు మనోజ్ ప్రతినాయక పాత్రను పోషించారు. ఈ నెల 12న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం బెంగళూరులో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ముఖ్య అతిథిగా హాజరైన కన్నడ హీరో ధ్రువ సర్జా మాట్లాడుతూ 'ఒక పండగ లాంటి వాతావరణంలో 'మిరాయ్' సినిమా విడుదలవుతోంది. అద్భుతమైన నటీనటులు, టెక్నీషియన్లు ఈ సినిమా కోసం పనిచేశారు. విశ్వప్రసాద్ భారీస్థాయిలో నిర్మించారు. ప్రచార చిత్రాలు అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. తేజ సజ్జా మాట్లాడుతూ 'పిల్లలు, పెద్దలు అందరూ కలసి చూసేలా 'మిరాయ్' చిత్రం ఉంటుంది. యాక్షన్‌కి థ్రిల్‌ని మేళవించి తీసిన ఓ మంచి చిత్రమిది. పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి' అని చెప్పారు. విశ్వప్రసాద్ మాట్లాడుతూ 'ధ్రువ సర్జాతో ఓ చిత్రం చేయబోతున్నాం. 'మిరాయ్' చిత్రాన్ని మంచి నిర్మాణ విలువలతో తెరకెక్కించాం' అని తెలిపారు.

పింఛను కోసం వచ్చి..ప్రాణాలు కోల్పోయింది

● వీడిన హత్య కేసు మిస్టరీ

గురజాలటౌన్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): దాచేపల్లి మండలం గారాలపాడు గ్రామంలో ఈ నెల 1న జరిగిన మహిళ హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. హత్యకు సంబంధించిన కేసు వివరాలను ఆదివారం గురజాల డీఎస్పీ జగదీష్ విలేకరులకు వెల్లడించారు. మృతురాలు దాచర్ల పూర్ణమ్మ పింఛన్ తీసుకునేందుకు గత నెల 31న గుంటూరు నుంచి పెదగార్లపాడులోని తమ్ముడు ఇంటికి వచ్చింది. ఆమె తమ్ముడు వినుకొండ లచ్చయ్య గొర్రెలు అమ్మి రూ. 4.50 లక్షలు దాచి ఉంచాడు. అయితే వాటిలో రూ.లక్ష కనిపించలేదు. ఆ డబ్బు పూర్ణమ్మ తీసిందనే అనుమానంతో మరుసటి రోజు మధ్యాహ్నం ఆమెతో వాగ్వివాదానికి దిగాడు. ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగింది. మంచం కోడుతో లచ్చయ్య దాడి చేయడంతో పూర్ణమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. మంచం కోడును డాబాపై విసిరి లచ్చయ్య వెళ్లిపోయాడు. స్థానికుల సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేశారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంను రంగంలోకి దింపారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జగదీష్

నిందితుడు లచ్చయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించాడు. హత్య కేసు దర్యాప్తులో సమర్థంగా వ్యవహరించిన దాచేపల్లి సీఐ భాస్కర్, ఎస్ఐలు పాపారావు, సౌందర్య రాజన్‌ను డీఎస్పీ జగదీష్ అభినందించారు.

20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం అడుగులు

● ఎమ్మెల్సీ ఆలపాటి

గుంటూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తోందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. గుంటూరు ఏన్‌జీఓ హోంలో ఆదివారం ఆయన నేతృత్వంలో నైపుణ్య శిక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మాజీ ఎమ్మెల్సీలు ఏఎస్ రామకృష్ణ, పరుచూరి అశోక్ బాబు పాల్గొన్నారు. ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణపై సెప్టెంబర్ 21న మరో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలపై దృష్టి పెట్టి.. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. 30 ఏళ్లలోపు యువత ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. 228 మందికి పైగా ఈ రోజు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఉద్యోగ నోటిఫికేషన్ల గురించి విజయ సాధన కోచింగ్ నిర్వాహకులు కిషోర్, రాజు ఆహూతులకు వివరించారు. సదస్సుకు ఎన్నారై విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్‌బాబు అధ్యక్షత వహించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాదు

నీటి కాలుష్యం వల్లే వరుస మరణాలు

తురక పాలెంలో.. ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం నిజ నిర్ధారణ కమిటీ పర్యటన

గుంటూరు సిటీ, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): గుంటూరు సమీపంలోని తురకపాలెంలో నీటి కాలుష్యం వల్లే వరస మరణాలు సంభవించాయని ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం వెల్లడించింది. ఆదివారం తురకపాలెం గ్రామాన్ని సంఘం నిజనిర్ధారణ కమిటీ సందర్శించింది. కమిటీ సభ్యులు వరస మరణాలు సంభవించిన ఎస్సీ కాలనీ వాసులతో మాట్లాడారు. కొద్ది రోజుల నుంచి కాలనీకి తిప్పకుంట చెరువు నుంచి నీటిని సరఫరా చేస్తున్నట్లు బాధితులు వెల్లడించారు. చాలాకాలంగా పాడుబడి ఉన్న ఈ చెరువు నీళ్ల తాగటం వల్లే భయంకరమైన బ్యాక్టీరియా బారిన కాలనీ వాసులు పడినట్లుగా పౌర హక్కుల సంఘం నాయకులు గుర్తించారు. గ్రామంలో ప్రైవేట్ వ్యక్తులు బోర్లు వేసుకొని నీటిని అమ్ముకుంటున్నారని, తద్వారా భూగర్భ జలమట్టం పడిపోయి గ్రామ పంచాయతీకి చెందిన బోర్లు ఎండిపోయాయని నిజ నిర్ధారణ కమిటీ వెల్లడించింది. ఈ మరణాలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటుగా, మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25లక్షల నష్ట పరిహారం అందజేయాలని పౌర హక్కుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. గ్రామాన్ని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి చిలకా చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ టి.రాజారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజారావు, జిల్లా కార్యదర్శి సి.కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వీరేశ లింగం, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ గోపీనాథ్, ఎస్కే నాగూర్ వలి ఉన్నారు.



చెరువును పరిశీలిస్తున్న సంఘం నేతలు

విశ్వనాథ సాహిత్యం నేటి యువతకు ప్రేరణ కావాలి

●వీవీఐటీ వర్సిటీ వీసీ వాసిరెడ్డి విద్యాసాగర్

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): విశ్వనాథ సత్యనారాయణ సాహిత్యంలో తరచూ కనపడే సగటు జీవి వేదన వర్తమాన యువ సాహితీవేత్తలకు ఒక దిక్సూచి, ప్రేరణ కాగలదని వీవీఐటీ యూనివర్సిటీ వీసీ వాసిరెడ్డి విద్యాసాగర్ పేర్కొన్నారు. వర్సిటీ, విశ్వనాథ సాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యాన.. స్థానిక లక్ష్మీపురం శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం సమావేశ మందిరంలో ఆదివారం విశ్వనాథ పదంలో యువత దృక్పథం పత్ర సమర్పణ సదస్సు నిర్వహించారు. ప్రారంభ సదస్సుకు డాక్టర్ మద్దినేని సింహ కౌటిల్య చౌదరి అధ్యక్షత వహించి ఆధునిక తెలుగు సాహిత్యం పునరుజ్జీవానికి కవి సామ్రాట్ సత్యనారాయణ తనదైన శైలిలో బాటలు వేశారన్నారు. చారిత్రక నవలల సదస్సుకు డాక్టర్ అబ్బరాజు మైథిలి అధ్యక్షత వహించగా.. కడిమి చెట్టు నవలపై చీదెళ్ళ వీహెచ్ సూర్యకిరణ్, వీరపూజ నవలపై మాడుగుల ఎస్వీ సుబ్రహ్మణ్య శర్మ, చందవోలు రాణి నవలపై పాతూరి శ్రీ ప్రవణ్ చర్చించారు. సాంఘిక నవలల సదస్సుకు వీబీ హేలి కల్యాణ్ అధ్యక్షత వహించగా.. నీలపెళ్లి పంతుల వీఎస్ఎస్ హరిప్రియ, పరీక్ష నవలపై కురుగంటి చిరంజీవి కార్తీక్, కుణాలుని శాపము నవలపై కనకాల రవికుమార్ విశ్లేషించారు. ముగింపు సభకు విశ్వనాథ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ మద్దినేని సింహ కౌటిల్య చౌదరి అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసిరెడ్డి విద్యాసాగర్ విశ్వనాథ పథంలో యువత గ్రంథావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా విశ్వనాథ సత్యనారాయణ మనుమడు విశ్వనాథ సత్యనారాయణ, విశ్వనాథ సాహిత్య అకాడమీ సభ్యులు పిన్నమనేని మృత్యుంజయరావు. రావెల సాంబశివరావు, మోదుగుల రవికృష్ణ, కోశాధికారి డాక్టర్ సెట్లెం చంద్రమోహన్, పలువురు సాహితివేత్తలు, కవులు, యువ రచయితలు తదితరులు పాల్గొన్నారు.



గ్రంథావిష్కరణ చేస్తున్న వాసిరెడ్డి విద్యాసాగర్

నూతన పాలసీతో బార్లు లాభదాయకం

● ఎక్సైజ్ డీసీ కె.శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): నూతన బార్ పాలసీపై కొంతమంది స్వార్థంతో, కొత్తవాళ్లు ఈ వ్యాపారంలోకి రాకుండా అడ్డుకునేందుకు చెడు ప్రచారం చేస్తున్నారని.. వాటిని నమ్మవద్దని ఎక్సైజ్ శాఖ గుంటూరు డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.శ్రీనివాసులు కోరారు. ఆదివారం నగరంలోని కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గుంటూరు జిల్లాలో 53 మంది, పల్నాడు జిల్లాలో 24 మంది బార్ లైసెన్సులు తీసుకొని చక్కగా వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత బారు పాలసీలో చాలా సడలింపులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. లైసెన్సు ఫీజును ఒకేసారి కాకుండా ఆరు వాయిదాల్లో చెల్లించవచ్చన్నారు. అప్లికేషన్ ఫీజు రూ.10 లక్షల నుంచి రూ.5 లక్షలు తగ్గించినట్లు చెప్పారు. ఒక వ్యక్తి ఎన్ని అప్లికేషన్లు అయినా వేయొచ్చన్నారు. గుంటూరు, మంగళగిరి - తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్ల పరిధి, వాటికి అవతల 10 కిలోమీటర్ల వరకు ఎక్కడైనా బార్లు నడుపుకోవచ్చని డీసీ స్పష్టం చేశారు. బార్ లైసెన్సు పొందిన తర్వాత 15 రోజుల్లోపు బార్ ప్రెమిసెస్ చూపించి రెస్టారెంట్ లైసెన్సు తీసుకోవచ్చన్నారు. నూతన బార్ వ్యాపార వేళలు ఉదయం 10 నుంచి రాత్రి 12 గంటల వరకు పెంచారన్నారు. ప్రస్తుతం గుంటూరులో మద్యం షాపు లైసెన్సు ఫీజు కోటీ లక్ష రూపాయలు అని, అదే బారు అయితే రూ.75 లక్షలు మాత్రమే అని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్, ఎన్‌రోల్‌మెంట్ తదితర సమాచారం కోసం ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ అధికారిని సంప్రదించవచ్చన్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి అరుణ కుమారి, ఏఈఎస్ మారయ్య బాబుపాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీ కె.శ్రీనివాసులు పక్కన అరుణ కుమారి, మారయ్యబాబు

14 క్రస్ట్‌గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల

విజయపురిసౌత్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి వరద నీరు అధికంగా నాగార్జున సాగర్‌కు చేరుతోంది. దీంతో 14 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,12,966 క్యూసెక్కుల నీటిని దిగువకు అధికారులు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నీటిమట్టం ఆదివారం నాటికి 589.70 అడుగులు ఉంది. ఇది 311.14 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9,500, ఎడమ కాలువ ద్వారా 8,454, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,373, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400, ఎల్ఎల్‌సీ ద్వారా 300, మొత్తం ఔట్‌ఫ్లో 1,66,993 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో 1,66,993 క్యూసెక్కులుగా ఉంది.



14 క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

ఎత్తిపోతల పథకం పైపులు ధ్వంసం

చిలకలూరిపేట, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పసుమర్రు గ్రామ ఎత్తిపోతల పథకం - 1కి సంబంధించిన పైపు లైన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి ధ్వంసం చేశారు. ఐదు అడుగుల పొడవు ఉండే 16 పైపులను పొక్లెయినర్‌తో తవ్వేశారు. కొంతకాలంగా ఈ లిఫ్ట్ మూలనపడి ఉంది. ఎత్తిపోతల పథకం కమిటీ అధ్యక్షుడు జి. రవితేజ చిలకలూరిపేట రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆ సమయంలో అక్కడ ఉన్న పొక్లెయినర్, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు విచారణ చేస్తున్నారు. ఎత్తిపోతల పథకం కింద 2,700 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డీఈకి సమాచారం అందించారు.



ధ్వంసమైన పైపులు

అన్ని హామీలు నెరవేరుస్తున్నాం

● ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

చేబ్రోలు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీలన్నీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. మండలంలోని వేజెండ్ల గ్రామంలో వైసీపీ ఎంపీటీసీ, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కాసు అనితారెడ్డి, వేజెండ్ల సొసైటీ మాజీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆయన అనుచరులు ఆదివారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరేంద్రకుమార్ మాట్లాడుతూ.. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా వేజండ్ల పరిధిలో ఉన్న క్వారీలను మంచి నీటి చెరువులుగా మార్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామంలో కోటి రూపాయల అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. గ్రామంలో ఎప్పటి నుంచో నెలకొన్న ఈద్గా సమస్యను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా కాసు ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అభివృద్ధిని చూసి ఆకర్షితులమై.. టీడీపీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో ఎటువంటి పదవులను ఆశించడం లేదన్నారు. అనితా రెడ్డి మాట్లాడుతూ వైసీపీలో ఉపాధ్యక్షురాలిగా తన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోలేక పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ 14వ వార్డు మెంబర్ వేజండ్ల శశికుమార్, పలువురు బూత్ కన్వీనర్లు, కార్యకర్తలకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ధూళిపాళ్ల ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు, పెదకాకాని మండలాల పార్టీ అధ్యక్షులు షైలా రామరాజు, మురళి, శుద్ధపల్లి ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు వీరంకి రంగారావు, మాజీ ఎంపీపీ ఖాదర్ బాషా పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలతో ఎమ్మెల్యే ధూళిపాళ్ల

డ్వాక్రాలకు.. డ్రోన్లు

(5వ పేజీ తరువాయి)

అందించడానికి డీఆర్‌డీఏ కసరత్తు చేస్తోంది. మొదటి దశలో భాగంగా ఇచ్చే ఈ డ్రోన్లను ఈ నెలాఖరుకు జిల్లాలకు చేరనున్నాయి. దశల వారీగా ప్రతి డ్వాక్రా సంఘానికి రాయితీపై డ్రోన్లు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. సాధారణంగా గ్రామాల్లో మహిళలు పురుషులతో సమానంగా సేద్యంలో కష్టపడుతూనే ఉంటారు. వారు ప్రస్తుతం ఉన్న రంగంలోనే ఆర్థిక సాధికారత చేకూర్చడమే లక్ష్యంగా రాయితీపై డ్రోన్లు అందించనున్నారు. డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళల్లో అధిక శాతం వ్యవసాయాధారిత కుటుంబాలే కావడంతో వీరికి నమోదీదీ పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి.

ఆరు నెలల శిక్షణ

రాయితీపై డ్రోన్లు అందుకోనున్న సంఘాలకు, మహిళలకు వాటి నిర్వహణపై ఆరు నెలల పాటు శిక్షణను ప్రభుత్వం ఇవ్వనుంది. ఎరువులు, పురుగు మందులు పిచికారిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏయే మోతాదులో కలిపి డ్రోన్ ద్వారా ఎలా ఉపయోగించాలనే అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ అనంతరం వాటి వాడకానికి ప్రత్యేక అనుమతి పత్రం అందిస్తారు. వరి, మిరప, పత్తి, కూరగాయల సాగులో డ్రోన్ల ఉపయోగం ఎలా ఉండనుంది అనే అంశంతో పాటు దిగుబడుల సమయంలో సాంకేతికతను ఏ విధంగా ఉపయోగించవచ్చనే వాటిని కూడా శిక్షణలో భాగం చేయనున్నారు.

కోలాహలంగా.. అర్బన్ బ్యాంకు నామినేషన్లు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): తెనాలి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నామినేషన్ల కార్యక్రమం కోలాహలంగా జరిగింది. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వారి కార్యాలయాల నుంచి ర్యాలీగా టీబీ రోడ్డులోని బ్యాంకుకు చేరుకున్నారు. ఎన్నికల అధికారి కె.వెంకటేశ్వరరావు, సహాయ అధికారి రాజేంద్రప్రసాద్‌లకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. 12 డైరెక్టర్ పదవులకుగాను టీడీపీ నుంచి ఏడుగురు, జనసేన నుంచి 4, బీజేపీ నుంచి ఒక్కరు మాత్రమే నామినేషన్ వేశారు. దీంతో బ్యాంకు పాలకవర్గం ఏకగ్రీవం కానుంది. 8న స్క్రూట్నీ, 9న ఉపసంహరణ అనంతరం తుది జాబితా ప్రకటిస్తారు. నామినేషన్ వేసిన వారిలో మంగమూరి హరిప్రసాద్, కన్నెగంటి శ్రీనివాసరావు, అక్కిశెట్టి శ్రీనివాసరావు, షేక్ జిలాని, శ్యామ్, కండేపి హరిప్రసాద్, కనగాల శ్రీనివాసరావు, కోటా పున్నారావు, శ్రీనివాసరావు, తోట చంద్రశేఖర్, గండిపాటి నాగయ్య, అన్నవరపు వేణు ఉన్నారు. 12 డైరెక్టర్ల పదవులకు 12 మంది మాత్రమే నామినేషన్ వేయడంతో 14న అధికారికంగా ప్రకటించి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నిక నిర్వహిస్తారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మహ్మద్ ఖుద్దూస్, జొన్నాదుల మహేష్, గుమ్మడి రమేష్, రావి చిన్ని, కావూరి చంద్రమోహన్, ఈదర పూర్ణచంద్, వీరవల్లి మురళి, జెట్టి రేణుక, జనసేన నాయకులు షేక్ జాకీర్ హుస్సేన్, హరిదాసు గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న హరిప్రసాద్

అమరావతిలో.. వెంకన్న వైభోగం

(5వ పేజీ తరువాయి)

విశ్రాంతి భవనాన్ని, ధ్యాన మందిరాన్ని నిర్మించాలని మాస్టర్‌ప్లానులో ప్రతిపాదించారు. వీటితోపాటు విద్యుత్ సబ్‌స్టేషను, సోలార్ లైటింగ్, సోలార్ పవర్‌ప్లాంటు వంటి నిర్మాణాలను కూడా చేపడతారు.

తొలి మాస్టర్‌ప్లాన్ కన్నా మిన్నగానే

తొలి మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఐదెకరాల విస్తీర్ణంలో కనీసం రెండు ప్రాకారాలతో ఆలయ నిర్మాణం చేసి 20 ఎకరాల్లో యాత్రికుల వసతి సౌకర్యాలు, ఇతరత్రా ఆధ్యాత్మిక పర్యాటక సుందర నిర్మాణాలను చేపట్టాలని ప్రతిపాదించారు. ఈ మాస్టర్‌ప్లానుకు ప్రస్తుతం మరిన్ని మెరుగులు దిద్ది దాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా రూ.185 కోట్లతో ఆలయ విస్తరణపనులను చేపడుతున్నారు. ఇందులో తొలిదశగా రూ107.54 కోట్లతో చేపడుతున్న పనులను రెండేళ్లలో పూర్తిచేయాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో ఆయా పనులను మూడు ప్యాకేజీలుగా విభజించి మూడు వేర్వేరు టెండర్లను టీటీడీ ఆహ్వానించింది.

పర్యవేక్షణా లోపం..

చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా నిర్మాణ పనులకు టీటీడీ సిద్ధంగానే ఉంది. కానీ కొంత పర్యవేక్షణా లోపం కనిపిస్తుంది. 15 మాసాలుగా ఆలయ రూపురేఖలు ఏ మాత్రం మారలేదు. మాస్టర్‌ప్లాన్ తయారీ, టెండర్ల విడుదలకే చాలా సమయం గడిచిపోయింది. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా పర్యవేక్షణా లోపం కారణంగా జాప్యం జరుగుతుందేమోనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.45 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	130, 139, 150
చికెన్ విత్ స్కిన్(కిలో)	248.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	258.00

దాతల సహకారాన్ని అందిపుచ్చుకోవాలి

● బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్



ఉపకార వేతనాలు పొందిన విద్యార్థులతో రాంప్రసాదు తదితరులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): దాతల సహకారాన్ని అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాదు సూచించారు. స్థానిక బ్రాడీపేటలోని బ్రాహ్మణ సేవా సమితి ప్రాంగణంలో ఆదివారం 2025-26 విద్యా పారితోషిక ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి సమితి అధ్యక్షుడు నందిరాజు పాండురంగారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి రాంప్రసాదు మాట్లాడుతూ.. సామాజిక దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి విద్యను ప్రోత్సహించాలన్నారు. బ్రాహ్మణ సేవా సమితి కార్యక్రమాలను అభినందించారు. పాండురంగారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థానం పొందిన తర్వాత సమితికి అండగా నిలబడాలని కోరారు. ఇంజనీరింగ్, మెడిసిన్ అభ్యసిస్తున్న 252 మంది విద్యార్థులకు రూ.21,50,000 ఉపకార వేతనాలను అందజేశారు. సమితి కార్యదర్శి లక్ష్మీపతి, విద్యా పారితోషకాల చైర్మన్ సంజీవరావు, సభ్యులు బాలకృష్ణ, తుళ్లూరు ప్రకాష్, మాదల వెంకటకృష్ణ, ఆదిరాజు శ్రీధర్, బొప్పూడి కృష్ణ ప్రసాదు, పాతూరు శ్రీనాథ్, రామారావు పాల్గొన్నారు.

రప్పా..రప్పా.. పోస్టులపై కేసు నమోదు

మాచవరం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అసభ్యకర పోస్టులు పెట్టిన కొందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతిరావు ఆదివారం తెలిపారు. పిన్నెల్లి గ్రామానికి చెందిన వైసీపీ యువకులు పొందుగుల రహీం, అమరావతి ఇస్మాయిల్‌తో పాటు మరికొంత మంది తమ పార్టీ ప్రభుత్వం వస్తే.. రప్పా.రప్పా.. ఆడిస్తామంటూ పోస్టులు చేశారని చెప్పారు. గ్రామ టీడీపీ నాయకుడు చింతపల్లి జానీ బాషా పోలీసు స్టేషన్‌లో దీనిపై ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ మేరకు పది మందిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.


బైపాస్‌కు భూములిచ్చిన రైతుల నిరసన

● రోడ్డుపై బైఠాయించి నినాదాలు


చిలకలూరిపేట, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): వాడరేవు- నకరికల్లు రహదారి నిర్మాణానికి భూములిచ్చిన బొప్పూడి, పసుమర్రు గ్రామాల రైతులు ఆదివారం ఆందోళనకు దిగారు. చిలకలూరిపేట వద్ద రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావచ్చినా తామిచ్చిన భూములకు నష్టపరిహారం లభించలేదని తెలిపారు. 21 మంది రైతులకు రూ.10 కోట్ల వరకు పరిహారం ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. బొప్పూడి నుంచి రైతులు బైక్ ర్యాలీగా వచ్చి- నూతన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇది తెలుసుకున్న పసుమర్రు గ్రామ రైతులు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. నవతరం పార్టీ వ్యవస్థాపకుడు రావు సుబ్రహ్మణ్యం సంఘీభావం తెలిపారు. కాగా రైతులు స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ప్రత్తిపాటి నేషనల్ హైవేస్ పీడీతో ఫోన్‌లో మాట్లాడి రైతుల సమస్యను పరిష్కరించాలని కోరారు. నిరసనలో టీడీపీ రైతు విభాగం నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్రరావు, అంబటి సోంబాబు, గుంటు కోటేశ్వరరావు. గుంటు హరిబాబు, షేక్ షమ్మీ, బత్తుల దానయ్య, బత్తుల శివ తదితరులు పాల్గొన్నారు.

పాతకక్షల నేపథ్యంలో వ్యక్తిపై గొడ్డళ్లతో దాడి

మాచర్ల రూరల్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పాతకక్షల నేపథ్యంలో కంభంపాడులో ఓ వ్యక్తిపై ప్రత్యర్థులు గొడ్డళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. కంభంపాడులో వ్యవసాయం చేసే శ్రీను అనే వ్యక్తికి అదే గ్రామానికి చెందిన దుస్సా మల్లికార్జున్‌తో కొన్నేళ్లుగా పాత కక్షలు నెలకొని ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం వీరివురి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో మల్లికార్జున్, అతని కుమారుడు క్రాంతి గొడ్డళ్లతో శ్రీనుపై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచారు. శ్రీనును కుటుంబసభ్యులు వెంటనే మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం నరసరావుపేటకు తరలించారు. శ్రీను భార్య వెంకటరమణ ఫిర్యాదు మేరకు మాచర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు కంభంపాడులో పికెటింగ్ ఏర్పాటు చేశారు.



తీవ్ర గాయాలతో శ్రీను



నేడు గుంటూరులో ఫిజికల్ డైరెక్టర్ల సమావేశం

సత్తెనపల్లి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్-19 స్కూల్ గేమ్స్ జూనియర్ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్ల సమావేశం సోమవారం గుంటూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగనుంది. గుంటూరు జిల్లాలోని హైస్కూల్స్, ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో పనిచేసే ఫిజికల్ డైరెక్టర్లు ఈ సమావేశానికి హాజరు కానున్నారని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జీ నరసింహారావు తెలిపారు.

లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్‌గా సతీష్


సతీష్‌కుమార్

పిడుగురాళ్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పల్నాడు లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్‌గా పట్టణానికి చెందిన టంగుటూరి సతీష్‌కుమార్ నియమితులయ్యారు. లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సిహెచ్ హరిప్రసాదరావు సతీష్‌కుమార్‌తో ఆదివారం ప్రమాణస్వీకారం చేయించారు. పల్నాడు జిల్లాలో లయన్స్‌క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలలో ముందుండేందుకు తమవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా సతీష్‌కుమార్ పేర్కొన్నారు.

నా పై ఆరోపణలు తగవు

● శాఖమూరి శ్రీనివాసరావు

అచ్చంపేట, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనూరు గ్రామంలో కొందరు వ్యక్తులు తనపై చేస్తున్న ఆరోపణల్లో నిజంలేదని శాఖమూరి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. కోనూరులో తానెవరి పొలాలు ఆక్రమించుకోలేదన్నారు.

వాటర్‌గ్రిడ్‌కు 20 ఎకరాల కేటాయింపు

రెంటచింతల, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఇంటింటికి తాగునీరు అందించే కార్యక్రమంలో భాగంగా వాటర్ గ్రిడ్ పథకం కింద ప్రభుత్వం 20 ఎకరాల భూమిని కేటాయించిందని ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ కాశిరెడ్డి చెప్పారు. విజయపురిసౌత్‌లో కేటాయించిన ఈ ప్రదేశంలో 5 లక్షల లీటర్ల నీరు నిల్వ ఉండే సామర్థ్యం గల ఓవర్‌హెడ్ ట్యాంకు, ఫిల్టర్ బెడ్స్ ఇంటెక్‌వెల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్‌సీసీకి చెందిన ఇంజనీరింగ్ బృందం త్వరలో పనులు ప్రారంభిస్తారని తెలిపారు.

పేద పిల్లలకు ఆటపాటలతో విద్య

ముప్పాళ్ళ, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): బాలబాట ద్వారా పేద పిల్లలకు ఆటపాటలతో విద్య అందిస్తున్నామని కార్ష్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జి.సుబ్బారావు అన్నారు. కొంకావారిపాలెం ఎస్సీకాలనీలో ఆదివారం విద్యార్థులకు కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ 25 సంవత్సరాల నుండి గ్రామాలలో పేద విద్యార్థులకు క్రమశిక్షణతతో కూడిన చదువు, ఆటపాటలు, పెరటి తోటల పెంపకంపై అవగాహన, కూరగాయల విత్తనాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బాలబాట ఆర్గనైజర్ సునీత ఉన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనాలు

దుర్గి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితిని పురస్కరించుకొని మండలంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలకు ఆదివారం నిమజ్జనాలు ఘనంగా జరిగాయి. దుర్గిలోని శ్రీవేణుగోపాలస్వామి గుడి ఎదురుగా ఉన్న వినాయకుని విగ్రహం వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి నిమ్మజ్జనానికి తరలించారు. వినాయకుని లడ్డు ప్రసాదాన్ని గండె మురళి రూ. 1.02 లక్షలకు కైవసం చేసుకున్నారు. ఎస్సై సుధీర్ కుమార్ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

బాలకృష్ణారెడ్డి కుటుంబానికి జంగా పరామర్శ

గురజాలటౌన్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంబాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పాలువాయి బాలకృష్ణారెడ్డి కుటుంబాన్ని ఆదివారం టీటీడీ సభ్యుడు జంగా కృష్ణమూర్తి పరామర్శించారు. బాలకృష్ణారెడ్డి కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆయన వెంట కూటమి నేతలు ఉన్నారు.

పులిచింతలకు 1,23,286 క్యూసెక్కుల నీరు


టీఆర్‌ఎస్‌సీ చానల్ ద్వారా కృష్ణానదిలోకి విడుదలవుతున్న నీరు

రెంటచింతల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మించిన నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్ట్ నుంచి పులిచింతలకు 1,23,286 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్‌ఈ కె వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజు తెలిపారు. ప్రాజెక్టు నుంచి 1,23,286 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. రిజర్వాయర్‌లో 75.33 మీటర్ల మేర నీరుందని ఇది 6,9630 టీఎంసీలకు సమానమన్నారు. ఎగువన ఉన్న సాగర్ నుంచి 1.45 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుందని చెప్పారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో ఆదివారం 43.35 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 1.34 లక్షల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు వచ్చి చేరుతోందని చెప్పారు. 1,43,502 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ఏఈ రాజు తెలిపారు.

పేదల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

● సీఎం రిలీఫ్ ఫండ్ నగదు చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే జూలకంటి

● ఆక్రమణలపై సమగ్ర విచారణకు ఆదేశం


సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పేదల సంపూర్ణ ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో 87 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద మంజూరైన రూ. 81.97 లక్షల విలువైన నగదు చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితి, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలా మారిందన్నారు. దేవాలయ భూములను ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. 15 ఏళ్లుగా నియోజకవర్గ పరిధిలో వందల ఎకరాల దేవాదాయ భూములు కబ్జాకు గురయ్యాయని, కబ్జాదారులపై గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని అన్నారు. భూకబ్జాలపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు తగు న్యాయం చేస్తానని హామీ నిచ్చారు. మాచర్ల మున్సిపాలిటీలో రూ. 5 కోట్ల నిధులతో రోడ్లు ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల తరువాత మాచర్ల మండలం మేకలగొంది వద్ద జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ. 1200 కోట్లతో నూతనంగా నిర్మించనున్న వాటర్ గ్రిడ్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా ఆవిష్కరించి పనులు ప్రారంభిస్తామని బ్రహ్మానందరెడ్డి చెప్పారు. సమావేశంలో మాచర్ల మార్కెట్‌యార్డు చైర్ పర్సన్ రాజబోయిన మల్లీశ్వరి మధుసూదన్ యాదవ్, కజ్జం సైదయ్య, మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, పాలువాయి గ్రామ సర్పంచ్ హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారంపూడి వాసులకు చెక్కుల అందజేత

కారంపూడి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కారంపూడి వాసులకు మంజూరైన సీఎం రిలీఫండ్ చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అందజేశారు. కారంపూడికి చెందిన కోనేటి శివరామకృష్ణ, సంగినేడి అల్లమ్మ అనారోగ్య కారణాలతో సీఎం రిలీఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వారికి మంజూరైన రిలీఫ్‌ఫండ్ చెక్కులను వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్రహ్మానందరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తోట నరసింహారావు, బొమ్మిన శేషగిరి, పలిశెట్టి కొండ, రాఘవ పాల్గొన్నారు.

సాగర్‌లో మత్స్యకారుల కాలనీకి మహర్దశ

విజయపురిసౌత్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్‌లోని మత్స్యకారుల కాలనీకి మహర్దశ పట్టనుంది. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చొరవతో నాగార్జున సాగర్‌లోని సాగర్ క్యాంపు, లంకమోటు, డౌన్ మార్కెట్ ప్రాంతాల్లో రూ. 2.39 కోట్లతో నూతన సీసీ రోడ్లు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆదివారం నూతనంగా నిర్మాణం చేపట్టబోయే రహదారులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, లంకమోటు, సాగర్‌క్యాంపు, డౌన్ మార్కెట్‌లో రూ. 2.39 కోట్లతో నూతన సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వాసుపత్రి సమీపం నుంచి సాగర్ కుడి కాలువ బయ్యారం వరకు రూ. కోటితో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత జూలకంటి అక్కిరెడ్డి, మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, గుండాల శ్రీను, బొల్లా వెంకటేశ్వర్లు, శేరెడ్డి గోపిరెడ్డి, జనసేన అధ్యక్షుడు రాహుల్, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు షైలపల్లి అప్పలరాజు, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


నిర్మాణం చేపట్టబోయే రహదారులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

వెంకటాయపాలెం రోడ్డుకు త్వరలోనే మోక్షం

● ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్


టీడీపీ మండల నాయకులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

బెల్లంకొండ, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటాయపాలెం జిల్లా పరిషత్ రోడ్డుకు త్వరలోనే మోక్షం లభిస్తుందని ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ పేర్కొన్నారు. మండలంలోని మన్నెసుల్తాన్‌పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అక్కల వెంకటరామిరెడ్డి ఇతర టీడీపీ నాయకులు గుంటూరులో ఆదివారం ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి వైసీపీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మన్నె సుల్తాన్‌పాలెం నుంచి వెంకటాయపాలెం వరకు రోడ్డును బాగు చేయించి గ్రామాల్లో పర్యటిస్తానని మాటిచ్చి తప్పారని అన్నారు. రోడ్డు అధ్వానంగా తయారైందని, మోకాలి లోతు గుంతలు పడ్డాయని చెప్పారు. దాంతో తమ గ్రామల్లోని యువకులకు వివాహాలు కావటం లేదని వాపోయారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చారు. అలాగే బెల్లంకొండ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న తుళ్ళూరి ప్రసన్నాంజనేయ దేవాలయ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారానికి తేదీని ఖరారు చేయాలని గంగిరెడ్డిపాలెం సర్పంచ్ ఆసుల జగన్ ఎమ్మెల్యేను కోరగా, త్వరలో పాలక వర్గ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు చేస్తానని చెప్పారు. చంద్రాజుపాలెం గ్రామం నుంచి మఠం వరకు గల రోడ్డుకు రూ. 1.50 కోట్లతో తారు రోడ్డు వేయిస్తామని ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో మండల టీడీపీ నాయకులు గుడిసె కొండయ్య, ఆసుల జగన్, బ్రహ్మారెడ్డి, మేళం శ్రీరామమూర్తి, వెంకటాయపాలెం అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాస నాయక్, సుబ్బారెడ్డి, డాక్టర్ హనుమంతరావు ఉన్నారు.

అవసరం మేరకే యూరియాను కొనుగోలు చేయాలి

● జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం జగ్గారావు


ముప్పాళ్ల: రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు

ముప్పాళ్ళ సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పంటలకు అవసరం మేరకే రైతులు యూరియాను కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం జగ్గారావు అన్నారు. మండలంలోని నార్నెపాడు గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ఆదివారం ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని అయన పర్యవేక్షించారు. రైతులు యూరియాను అవసరం కంటే ఎక్కువగా తీసుకొని తమ గృహాల్లో నిల్వచేసుకోవద్దన్నారు. జిల్లాలో ఎక్కడా రసాయనిక ఎరువుల కొరత లేదని చెప్పారు. ఎరువులు తీసుకున్న రైతులందరి వివరాలను ఇంటిగ్రేటెడ్ ఫర్టిలైజర్ మేనేజ్‌మెంట్ సిస్టంలోని రియల్ టైం యాప్‌లో నమోదు చేయాలన్నారు. డీలర్లు ఎరువులను ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్‌ను రద్దుచేస్తామని హెచ్చరించారు.

జిల్లాలో యూరియా కొరత లేదు

నకరికల్లు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : పల్నాడు జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావు తెలిపారు. ఆదివారం ఆయన నకరికల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఉన్న యూరియా నిల్వలను తనిఖీ చేశారు. రైతులు మూడు విడతలుగా వాడాల్సిన యూరియాను ఒకేసారి కొనుగోలు చేయొద్దని సూచించారు. యూరియాతో పాటు డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో, జీడీసీఎంఎస్‌లో, పీఏసీఎస్‌లలో, రిటైల్ డీలర్ల వద్ద రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్టు తెలిపారు. ప్రైవేట్ డీలర్లు ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎరువుల సమస్యలపై కలెక్టర్ కంట్రోల్ రూమ్ నెంబరు 8332066633కు సంప్రదించాలని సూచించారు.

ప్రమాదమని తెలిసినా..!


ఆటోలో వెనుక నిలబడి ప్రయాణిస్తున్న దృశ్యం



పెదకూరపాడు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కళ్ళెదుటే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా... తెలిసిన వారే ప్రాణాలు కోల్పోతున్నా ప్రయాణాల్లో కనీస జాగ్రత్తలు తీసుకుందామన్న ఆలోచన కొందరికి ఉండటం లేదు. త్వరగా గమ్యం చేరుకోవాలన్న ఆతృతతో వాహనాల్లో కిక్కిరిసి ప్రయాణిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించినా ఆర్టీసీ బస్సులు లేని గ్రామాలకు ఆటోల్లో ప్రయాణం తప్పటం లేదు. కొన్ని సందర్భాల్లో ఆటోలతో పాటు ట్రాక్టర్లలో కూడా కూలీలను పొలాల్లోని పనులు చేసేందుకు తీసుకు వెళ్తుంటారు. పెదకూరపాడు ప్రాంతంలో కిక్కిరిసన ప్రయణికులతో ఆటో, ట్రాక్టర్లను ఆంధ్రజ్యోతి క్లిక్ మనిపించింది.


ట్రాక్టర్లలో పనుల నిమిత్తం వెళ్తున్న కూలీలు

రహదారిద్ర్యం

రెంటచింతల, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): రెంటచింతలలోని ఆర్‌అండ్‌బీ రహదారి దారుణంగా తయారైంది. ఎక్కడ చూసినా గుంతలు ఏర్పడి రాకపోకలు తీవ్ర ఇబ్బందిగా మారింది. ప్రతి రోజు వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. సెయింట్ జోసఫ్ హైస్కూల్ వద్ద ఈ గుంతలు ఎక్కువగా ఏర్పడ్డాయి. వినాయక చవితి రోజున ద్విచక్ర వాహనంపై వెళ్లే వారు ఆ గుంతల్లో పడి గాయాలపాలయ్యారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాల్సి ఉంది.


గుంతలతో రెంటచింతల ప్రధాన రహదారి

అధికారులు అవినీతికి పాల్పడితే సహించేది లేదు

● ఎమ్మెల్యే యరపతినేని

గురజాలటౌన్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే సహించేది లేదని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని మాడుగుల గ్రామ సచివాలయంలో పంచాయతీ నిధులు గోల్‌మాల్‌పై ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. అవినీతికి పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మాడుగుల సచివాలయ నిధులు గోల్‌మాల్‌పై విచారణ చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలు ప్రారంభం



జాతీయ స్థాయి కరాటే పోటీలకు హాజరైన విద్యార్థులను అభినందిస్తున్న టీటీడీ బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి

దాచేపల్లి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి కరాటే పోటీలు దాచేపల్లిలోని తిరుమల కాంప్లెక్స్‌లో ఆదివారం ప్రారంభమయ్యాయి. కరాటే కోచ్ కొప్పుల నరసింహారావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పోటీలలో ఏపీ, తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్రకు చెందిన కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి ప్రారంభించారు. కూటమి నేతలు తంగెళ్ళ శ్రీనివాసరావు, బెల్లంకొండ బద్రి, నర్ర పుల్లయ్య తదితరులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. మూడు రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి.

ఆట్యాపాట్యా పల్నాడు జిల్లా పురుషుల, మహిళల జట్ల ఎంపిక


నకరికల్లులో పల్నాడు జిల్లా ఆట్యా పాట్యాకు ఎంపికైన పురుషుల, మహిళల జట్లతో ఫిజికల్ డైరెక్టర్లు

నకరికల్లు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆట్యా పాట్యా పల్నాడు జిల్లా పురుషుల, మహిళల జట్లను ఆదివారం ఎంపిక చేసినట్లు పల్నాడు జిల్లా ఆట్యా పాట్యా అసోసియేషన్ ప్రెసిడెంట్ చింతా సామ్రాజ్యం తెలిపారు. ఆదివారం నకరికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పురుషుల, మహిళల పల్నాడు జిల్లా ఆట్యా పాట్యా ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ ఎంపిక పోటీల్లో 50 మంది పురుషులు, 40 మంది మహిళలు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచినవారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈ నెల 25వ తేదీన నకరికల్లులో నిర్వహించే రాష్ట్రస్థాయి ఆట్యా పాట్యా చాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన మహిళలు, పురుషులు పాల్గొంటారని సామ్రాజ్యం వివరించారు. ఈ టీమ్‌లకు సెలక్షన్ కమిటీ సభ్యులుగా చింతా పుల్లయ్య, జీ ఝాన్సీరాణి, డీ మణి, బీ పెద వెంకటేశ్వర్లు, మద్దం వెంకటేశ్వర్లు, ఎన్ జానకి రామయ్య వ్యవహరించారు.

నా అనుమతి లేకుండా పదవి ఎలా ఇస్తారు

● నా కొద్దంటూ విశ్రాంత ఉపాధ్యాయుడి నిరసన

పిడుగురాళ్ల, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): వైసీపీలో ఇటీవల వివిధ విభాగాల పదవుల కేటాయింపు జరిగింది. ఇందులో భాగంగా పిడుగురాళ్లకు చెందిన కె శేఖర్‌బాబును పిడుగురాళ్ల వైసీపీ ఉపాధ్యాయ విభాగం అధ్యక్షుడిగా నియమించారు. అయితే తన అనుమతి లేకుండా తనకు ఆ పదవి ఎలా ఇచ్చారంటూ శేఖర్‌బాబు అసహనం వ్యక్తం చేశారు. రాజకీయ పదవులకు తాను దూరంగా ఉంటానని చెప్పారు. తన అనుమతి లేకుండా కేటాయించిన పదవిని రద్దుచేసుకోవాలని, లేకుంటే చట్టపర చర్యలు తీసుకుంటానని ఆయన ఆదివారం తెలిపారు.

అకౌంట్, ఆధార్ నంబరు, ఓటీపీలు చెప్పకండి..

రాజుపాలెం,సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): ఎవరైనా తెలియని వారు ఫోన్ చేసి అకౌంట్, ఆధార్ నంబర్లు, ఓటీపీలు అడిగితే చెప్పొద్దని రాజుపాలెం ఎస్సై వేణుగోపాల్ ప్రజలకు సూచించారు. ఓటీపీలు చెబితే ఖాతాల్లో ఉన్న నగదును సైబర్ నేరగాళ్లు దోచేస్తారన్నారని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

బైక్‌కు నిప్పుపెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

బెల్లంకొండ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): బెల్లంకొండలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఓ బైక్‌ను తగలెట్టారు. ఈ ఘటన బెల్లంకొండ ఊరి చివర సొసైటీ వద్ద శుక్రవారం రాత్రి 11 గంటలకు జరిగింది. నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన రమణారెడ్డి అనే వ్యక్తి సొసైటీ వద్ద బైక్‌ను పార్కు చేసి వెళ్లగా గుర్తు తెలియని దుండగులు దానిపై పెట్రోల్ పోసి నిప్పంటించటంతో బైక్ పూర్తిగా దగ్ధమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హంద్రీనీవా కాలువలో యువకుడి గల్లంతు


నాగిరెడ్డి (ఫైల్)

అనంతపుర, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): అనంత పురం జిల్లా వజ్రకరూరు మండలం పీసీ ప్యాపిలి గ్రామ సమీపాన హంద్రీనీవా కాలువలో యువకుడు నాగిరెడ్డి గల్లంతయ్యాడు. ఇతనిది పల్నాడు జిల్లా మాచర్ల. బెంగళూరులోని సాయి యాడ్ ఏజెన్సీలో పనిచేస్తున్నాడు. ఇతని మిత్రుడు రాజశేఖర్ స్వగ్రామం పీసీ ప్యాపిలి. మాలపున్నమి పండుగకు బెంగళూరు నుంచి ఆదివారం తనతోపాటు పనిచేస్తున్న బెంగళూరుకు చెందిన సుదీప్, రంగనాథ్, హరీష్‌కుమార్‌తో కలిసి నాగిరెడ్డి పీసీ ప్యాపిలికి వచ్చారు. గ్రామ సమీపంలోని హంద్రీనీవా కాలువ వద్దకు నాగిరెడ్డి స్నానం చేసేందుకు వెళ్లి.. ప్రమాదవశాత్తు జారిపడి గల్లంతయ్యాడు. అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి దాకా ఆచూకీ లభ్యం కాలేదు.

అంబడిపూడి రోడ్డును పునరుద్ధరించరా?

అచ్చంపేట, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంబడిపూడి, కేవీపాలెం గ్రామాల మధ్య రోడ్డు శిథిలావస్థకు చేరి నడిచేందుకు కూడా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. చిన్న వర్షం వచ్చినా రోడ్డుపై ఉన్న గుంతల్లో నీరు నిలిచి వాహనదారులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీవల రోడ్డుపై ద్విచక్రవాహనం పడిపోవటంతో చిన్న గాయాలైన ఘటనలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ రోడ్లు మాత్రం మారటం లేదు. అంతర్గత రహదారులతో పాటు పొలాలకు వెళ్లే రోడ్లు కూడా శిథిలావస్థకు చేరాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు తక్షణమే ఈ రోడ్డును నిర్మించాలని కోరుతున్నారు.


అంబడిపూడి వద్ద అధ్వానంగా ఉన్న రోడ్డు

గ్రీన్ సిటీగా పిడుగురాళ్ల

● 5.5 కి.మీ. మొక్కల పెంపకాన్ని చేపట్టిన రోటరీక్లబ్

పిడుగురాళ్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్ల రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట రహదారి వెంట మొక్కలు నాటి గ్రీన్ సిటీగా చేసేందుకు రోటరీక్లబ్ ప్రణాళిక చేపట్టింది. ఖలీల్ దాబా నుంచి అయ్యప్పస్వామి గుడి వరకు ఇరువైపుల 5.5 కి.మీ. దూరం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వివిధ రకాల మొక్కలను తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి తీసుకొచ్చి, ప్రతి 10 మీటర్లకు ఒకటి చొప్పున 500 మొక్కలను నాటారు. పల్నాడు ప్రాంతంలో పచ్చదనాన్ని పెంపొందించాలన్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సూచనల మేరకు, ఐటి మంత్రి నారా లోకేశ్ సహకారంతో తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రోటరీక్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి చెట్టినాడ్ సిమెంట్స్ కూడా సహకారం అందిస్తుందని చెప్పారు.


అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారి పక్కన మొక్కలు నాటుతున్న రోటరీక్లబ్ సభ్యులు

ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదు

● ఎస్ఐ సుధీర్‌కుమార్


ఎస్ఐ సుధీర్‌కుమార్

దుర్గి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని దుర్గి ఎస్సై సుధీర్ కుమార్ అన్నారు. ఆదివారం అడిగొప్పల శివారులోని నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి ఆలయానికి వెళ్లే భక్తులను ఆపి కొందరు మహిళలు వారి నుంచి డబ్బు వసూలు చేసి అసభ్యంగా వ్యవహరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని చెప్పారు. దాంతో అక్కడ పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. భక్తులు, వాహనదారులతో అసభ్యంగా ప్రవర్తించినా, ఇబ్బందులకు గురి చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

దొంగతనాన్ని ఛేదించిన పోలీసులు

రెంటచింతల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గత నెల 2వ తేదీన మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న లెక్చరర్ జనార్ధనరావు ఇంట్లో జరిగిన దొంగతనానికి సంబంధించిన మిస్టరీని పోలీసులు ఛేదించారు. జనార్ధనరావు ఊరేళ్లిన సమయంలో ఓ దొంగ ఇంటి తాళాలు పగులకొట్టి లోపలికి ప్రవేశించి బీరువాల్లోని నగదు, బంగారు ఆభరణాలు అపహరించుకుపోయాడు. క్లూస్‌టీం బృందం రంగంలోకి దిగి ఫింగర్‌ప్రింట్స్ ఆధారం చేసుకొని దొంగను గుర్తించింది. మండలంలోని జెట్టిపాలెం గ్రామానికి చెందిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

వైద్య విద్యను వ్యాపార వస్తువుగా మార్చిన జగన్: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): తన పాలనలో వైద్య విద్యను జగన్ వ్యాపార వస్తువుగా మార్చారని, మెడికల్ సీట్లను అంగడి సరుకుగా మార్చారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. భావి వైద్యుల బంగారు భవిష్యత్తును తన అవినీతికి ఫణంగా పెట్టాడని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించని జగన్, మెడికల్ కాలేజీలు కట్టానంటే ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. జగన్ ఎగనామం పెట్టిన రూ.4,300 కోట్ల బకాయిలు కూటమి ప్రభుత్వం చెల్లించిందని వివరించారు. ఒక వైద్యుడి కొడుకుగా పుట్టి, వైద్యవిద్యను నిర్లక్ష్యం చేసినందుకు జగన్ నిజంగా సిగ్గుపడాలని విమర్శించారు.

కారుమంచి ఘర్షణలో నలుగురికి రిమాండ్

శావల్యాపురం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కారుమంచి గ్రామంలో జరిగిన ఘర్షణ కేసులో నలుగురికి రిమాండు విధించినట్లు ఎస్ఐ లేళ్ళ లోకేశ్వరరావు ఆదివారం తెలిపారు. కేసు వివరాలను వివరిస్తూ ఈ నెల 4వ తేదీన వినాయక విగ్రహ నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పరస్పరం ఫిర్యాదుల మేరకు విచారించి నలుగురిని అరెస్టుచేసి ఇన్‌చార్జి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నలుగురికీ మెజిస్ట్రేట్ 14రోజులపాటు రిమాండ్ విధించినట్లు తెలిపారు. వినుకొండ మెజిస్ట్రేట్ సెలవులో ఉండడంతో ప్రస్తుతం ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న చిలకలూరిపేట మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచినట్లు తెలిపారు. ఘర్షణపై సమగ్రమైన దర్యాప్తు జరుగుతుందని, మిగిలిన నిందితుల్ని కూడా త్వరలో అరెస్టు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

చట్టబద్ధంగానే ఇరువర్గాలపై కేసులు: రూరల్ సీఐ ప్రభాకర్

వినుకొండ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): శావల్యాపురం మండలం కారుమంచిలో ఒక వర్గం వారిపై పోలీసులు అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేశారని ప్రచారం చేయడాన్ని వినుకొండ రూరల్ సీఐ ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కారుమంచి గ్రామంలో ఈ నెల 4వతేదీన గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎన్‌టీఆర్ సెంటర్, సత్రం సెంటర్ వద్ద ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారని, ఆ దాడి కొందరికి గాయాలు కాగా ఇరువర్గాలపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ కేసుల్లో కొంత మందిని ఆదివారం అరెస్ట్ చేశామన్నారు. పోలీసులు ఎవరూ కూడా చట్టాన్ని అతిక్రమించి అక్రమ కేసులు పెట్టలేదని, చట్టప్రకారమే నడుచుకుంటున్నామని అన్నారు.

12మంది పేద బ్రాహ్మణ విద్యార్థులకు రూ.50వేల ఉపకార వేతనాల పంపిణీ

చిలకలూరిపేట, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆదిత్య బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో సమితి భవనంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో తూబాటి లక్ష్మీనారాయ విద్యాజ్యోతి పథకం కింద 12మంది పేద బ్రాహ్మణ విద్యార్థులకు రూ.50వేల ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఐదుగురు ఉత్తమ ఉపాధ్యాయలను సత్కరించారు. సేవా సమితి అధ్యక్షుడు ఏక మారుతి రామశర్మ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా నరసరావుపేట విశ్రాంత ప్రధాన అధ్యాపకుడు జేవీ సుబ్బారావు, సమితి గౌరవాధ్యక్షుడు చల్లా విజయ్‌కుమార్, సమితి ప్రధాన కార్యదర్శి పోలూరి చంద్రమౌళి, తాటి కోల అనురుద్ధ , కోపల్లె తులసిరామ్, ధూళిపాళ శ్రీకాంత్, పావులూరి శేషగిరిరావు పాల్గొన్నారు.

స్టేట్ క్రికెట్ జట్టుకు చిలకలూరిపేట విద్యార్థుల ఎంపిక

చిలకలూరిపేట, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్కూల్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన 13వ సౌత్ జోన్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ క్రికెట్ సెలక్షన్లలో స్థానిక జీవీ ఐఐటీ 8, 9 తరగతుల విద్యార్థులు పలువురు ఎంపికయ్యారు. అండర్ 14 బాలుర విభాగంలో షేక్ నాగూర్‌వలి, షేక్ రషీద్, లీలా సందీప్, కార్తికేయ, అండర్ 17 విభాగంలో భాను ఈశ్వర్, వెంకట విఖ్యాత్, సంజయ్, బాలికల అండర్ 14 విభాగంలో చైతన్య, మోక్షిత, అండర్ 17 విభాగంలో వాగ్దేవి, లలిత ఎంపికయ్యారు.

రాష్ట్ర గిరిజన సమాఖ్య సహాయ కార్యదర్శిగా శ్రీను నాయక్

చిలకలూరిపేట, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక విజయవాడలో ఆదివారం జరిగింది. రాష్ట్ర శాఖ సహాయ కార్యదర్శిగా చిలకలూరిపేటకు చెందిన బి. శ్రీను నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

రూ.60వేలు పలికిన వినాయక లడ్డూ

నాదెండ్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గణపవరంలోని శాంతినగర్‌లో ట్రెంట్ సెట్రస్ యూత్ వారు ఏర్పాటు చేసిన వినాయక లడ్డు రూ.60వేలు పలికింది. యడ్లపాడు మండలం సందెపూడి గ్రామానికి చెందిన వంగా సత్తిబాబు 15 కిలోల లడ్డును వేలంలో దక్కించుకున్నారు.

రేపు జరిగే రైతు పోరుబాటను జయప్రదం చేయండి: పున్నారెడ్డి

రొంపిచర్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఈ నెల 9వ తేదీన వైసీపీ ఆధ్వర్యంలో రైతు పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అన్నెం పున్నారెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. ఎరువుల కోసం రైతులు క్యూలైన్‌లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు అమ్ముకుంటున్నారన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేయటంపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదన్నారు. నరసరావుపేటలో జరిగే కార్యక్రమానికి అధికసంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు.

అస్తమించినా.. అంధుల జీవితాల్లో ఉదయిస్తూ..!

● నేత్రదానంతో ఆదర్శంగా నిలిచిన వేల్పూరు వాసులు ● స్ఫూర్తి నింపుతున్న చలపతిరావు


చలపతిరావును సత్కరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

శావల్యాపురం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అవయవదానం ఆవశ్యకత తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు మరణిస్తే.. వారి నేత్రాలను దానం చేసేందుకు ముందుకొచ్చి.. అంధత్వంతో బాధపడుతున్న వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ఒకరి నుంచి మరొకరు స్ఫూర్తిపొందిన కుటుంబాలు.. 2019 నుంచి 19 మంది నేత్రాలను దానంచేసి ఆదర్శంగా నిలిచాయి. పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామస్థులు అందరి మన్ననలు పొందుతున్నారు. అదే గ్రామానికి చెందిన అమ్మ నేత్ర, అవయవదాన ప్రోత్సాహకుల సంఘం జిల్లా కో-ఆర్డినేటర్ సంద్రపాటి చలపతిరావు వైద్య వృత్తిలో ఉండడంతో నేత్రదానం ఆవశ్యకతను ప్రజలకు వివరించి, చైతన్యపరుస్తున్నారు. చలపతిరావు నింపిన స్ఫూర్తితో


నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్న కో-ఆర్డినేటర్ చలపతిరావు

చాలా కుటుంబాలు ప్రభావితమై నేత్రదానం చేయడానికి మొగ్గు చూపుతున్నాయి. మార్కాపురంలోని వైద్య కళాశాలలో హెల్త్ ఎడ్యుకేటర్‌గా విధులు నిర్వహిస్తున్న చలపతిరావు ఉద్యోగ బాధ్యతలతో.. అవగాహన కార్యక్రమాన్ని మరో బాధ్యతగా తీసుకున్నారు. జిల్లాలో వివిధ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 31 మంది నేత్రదానం చేసేలా ప్రేరణనిచ్చారు. దీంతో జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకొన్నారు.

ఆయన అమ్మ నేత్ర, అవయవదాన ప్రోత్సాహకుల సంఘం తరపున ఇప్పటివరకు పల్నాడు జిల్లాలో 23చోట్ల నేత్రదానంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు 2,150 కరపత్రాలు పంపిణీ చేశారు. పెదకాకాని శంకర్ ఆసుపత్రిలోని ఐ-బ్యాంక్ సిబ్బంది వేల్పూరుకు వచ్చి మృతుల కార్నియా పొరలు సేకరించారు. నేత్రదానం చేసిన మృతుల కుటుంబసభ్యులపై పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రశంశలజల్లు కురిపిస్తున్నారు.

ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యుల కొరత

● జిల్లాలోనే మంచి గుర్తింపు ఉన్నా వైద్య సేవలు అంతంత మాత్రం

● ఇబ్బందులు పడుతున్న రోగులు

● భవనాలు కళకళ.. వైద్యులు లేక ఖాళీగా బెడ్లు


వినుకొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్



కళ కళలాడుతున్న ఆసుపత్రి ఆవరణ, రోగులు లేక ఖాళీగా ఉన్న బెడ్లు

వినుకొండ టౌన్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వినుకొండ పట్టణంలో అదో పెద్ద ప్రభుత్వ వైద్యశాల. ఆ వైద్యశాలను చూస్తే పట్టణ వాసులకు ముచ్చటేస్తుంది. కాని వైద్యశాలలో పనిచేసే డాక్టర్లు లేక పట్టణ వాసులు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు. కొత్త కొత్త రంగులతో విశాలమైన భవనాలతో వైద్యశాల ఆవరణ మొత్తం సుందరంగా ఉన్నప్పటికీ రోగులకు అవసరమైన వైద్యులు లేకపోవడంపై రోగుల రాక అంతంత మాత్రంగా ఉంది. 30పడకల వైద్యశాలకు మొత్తం 8మంది వైద్యులు ఉండాల్సి ఉండగా గత కొంతకాలం నుంచి ఎన్‌సీడీ డాక్టర్, జనరల్ ఫిజిషియన్, చిన్నపిల్లల వైద్యులు, జనరల్ మెడిసిన్ పోస్టులు నేటికీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. కేవలం డెంటల్, గైనకాలజీ వైద్యులు తప్ప జనరల్ ఓపీ చూసే వైద్యులు లేకపోవడంతో రోగులు గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడాల్సి వస్తోంది. గతంలో నలుగురు డాక్టర్లు, డాక్టర్‌కు 50మంది చొప్పున ఓపీ చూసినప్పటికీ సమయానుకూలంగా రోగులకు చికిత్స అందించి మందులు అందించే వారు. నేడు డెంటల్, గైనకాలజీ పోస్టులు ఉన్నప్పటికీ వృత్తిరీత్యా వైద్యం అందించినప్పటికీ సాధారణ రోగులను చూసే పరిస్థితి లేదు. సుదూర ప్రాంతాలతో పాటు వినుకొండ పరిసర ప్రాంతాల్లో ప్రమాదాలకు గురైన రోగులు మొక్కుబడిగా వైద్యశాలకు వచ్చినప్పటికీ వైద్యులు లేక ప్రైవేటు వైద్యశాలకు వెళిపోతున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాం నుంచి వినుకొండలో ఇదే పరిస్థితి నెలకొని ఉండటంపై స్థానికులు వైద్యశాలలోని ఖాళీ పోస్టులు భర్తీ కాకపోవడంపై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు జిల్లాలో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన వినుకొండ వైద్యశాలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని రోగులు కోరుతున్నారు. ఈ విషయంపై వైద్యశాల ఇన్‌చార్జి డాక్టర్ శ్రీనివాసరెడ్డిని వివరణ కోరగా 8మందికి నలుగురు డాక్టర్లు ఉన్నారని, నలుగురిలో డెంటల్, గైనకాలజీ మినహా కేవలం ఇద్దరు మాత్రమే ఓపీ చూస్తున్నారన్నారు.

నూజెండ్లలో...

నూజెండ్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి భవనాలు నిర్మించి జీతాలు చెల్లిస్తున్నా వైద్య సేవలు మండల ప్రజలకు అంతంత మాత్రంగానే అందుతున్నాయి. ముఖ్యంగా మండల కేంద్రం నూజెండ్లలోని ప్రాథమిక వైద్యశాల వైద్యులు సాధారణ బదిలీల్లో నాలుగు కొన్ని నెలల క్రితం బదిలీ ఐనా నేటికి వైద్యాధికారులను భర్తీ చేయక పోవటంతో ఐనవోలు పీహెచ్‌సీ వైద్యులు 104, నూజెండ్ల వైద్యశాల వైద్యులుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అదే విధంగా పబ్లిక్ హెల్త్ నర్సు పోస్టు కూడా ఖాళీగా ఉంది. ముఖ్యంగా వైద్యశాలలో పర్యవేక్షణా లోపం కారణంగా జనరల్ వార్డులు, అపరిశుభ్రంగా మారాయి. ప్రభుత్వ వైద్య సిబ్బంది వ్యాక్సినేషన్ సమయంలో మాత్రమే పెద్ద చూపుతో సాధారణ వైద్య సేవల విషయంలో పట్టిపట్టనట్టు వ్యవహరించటం మండలంలోని ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం లేక గ్రామాల్లోని ఆర్ఎంపీ వైద్యులను ఆశ్రయిస్తున్నారు. ప్రభత్వం ప్రజా వైద్యం కోసం కోట్లు ఖర్చు చేస్తున్నా ప్రజలకు వైద్య సేవలకే కష్టార్జితాన్ని ఖర్చు చేయక తప్పటం లేదు. సంబందిత అధికారులు వైద్య సేవల విషయంలో ప్రజల విశ్వాసాన్ని పొందేలా వైద్యులు, సిబ్బంది ప్రత్యేకంగా శ్రద్ధ చూపేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



నూజెండ్ల వైద్యశాల భవనం


నూతనంగా నిర్మించిన పబ్లిక్ హెల్త్ భవనం

ఆట్యాపాట్యా పల్నాడు జిల్లా పురుషుల, మహిళల జట్ల ఎంపిక

● ఈ నెల 25న రాష్ట్రస్థాయి ఎంపికలు


నకరికల్లులో పల్నాడు జిల్లా ఆట్యా పాట్యాకు ఎంపికైన పురుషుల, మహిళల జట్లతో ఫిజికల్ డైరెక్టర్లు

నకరికల్లు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆట్యా పాట్యా పల్నాడు జిల్లా పురుషుల, మహిళల జట్లను ఆదివారం ఎంపిక చేసినట్లు పల్నాడు జిల్లా ఆట్యా పాట్యా అసోసియేషన్ ప్రెసిడెంట్ చింతా సామ్రాజ్యం తెలిపారు. ఆదివారం నకరికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పురుషుల, మహిళల పల్నాడు జిల్లా ఆట్యా పాట్యా ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ ఎంపిక పోటీల్లో 50 మంది పురుషులు, 40 మంది మహిళలు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచినవారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈ నెల 25వ తేదీన నకరికల్లులో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఆట్యా పాట్యా ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన మహిళలు, పురుషులు పాల్గొంటారని సామ్రాజ్యం వివరించారు. ఈ టీమ్‌లకు సెలక్షన్ కమిటీ సభ్యులుగా చింతా పుల్లయ్య, జీ ఝాన్సీరాణి, డీ మణి, బీ పెద వెంకటేశ్వర్లు, మద్దం వెంకటేశ్వర్లు, ఎన్ జానకి రామయ్య వ్యవహరించారు.

వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు తగదు

● మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు, అరెస్టులు, తగదని వైసీపీ పీఏసీ మెంబరు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక చవితిని పురస్కరించుకొని వినుకొండ నియోజకవర్గంలోని శావల్యాపురం మండలంలోని కారుమంచిలో వినాయక నిమజ్జనం నేపథ్యంలో ఈ నెల 4వ తేదీన టీడీపీ నాయకులు ఊరేగింపు అయ్యాక వైసీపీ శ్రేణుల ఇళ్లకు వెళ్లి కర్రలతో దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దీనిపై పోలీసు అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అక్రమ కేసులు నమోదు చేయటంపై అవమానం తట్టుకోలేక శావల్యాపురం మండలం కారుమంచిలో గుంటకల అంకమ్మరావు ప్రాణాలు కోల్పోయాడని ఆరోపించారు. అసలు వివాదానికి సంబంధం లేనివారిని తీసుకెళ్లి జైల్లో వేయాలని చూడటం దారుణమన్నారు. ఆయనతో పాటు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ అమ్మిరెడ్డి అంజిరెడ్డి, పగడాల వెంకట్రామిరెడ్డి, ఎం.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ నెల 9వ తేదీన నరసరావుపేటలో జరిగే అన్నదాత పోరుబాట కార్యక్రమాన్ని విజయంతం చేయాలంటూ వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బొల్లా పోస్టర్‌ను ఆవిష్కరించారు.

శ్వాసకోశ వ్యాధులపై మెగా వైద్య శిబిరం

110 మందికి వైద్య పరీక్షలు


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ యార్డు చైర్మన్ పూనాటి శ్రీను, కొల్లి బ్రహ్మయ్య తదితరులు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డు మూడో వార్డు సచివాలయం వద్ద ఉచిత మెగా వైద్యశిబిరం ఆదివారం నిర్వహించారు. ఊపిరి తిత్తులు, శ్వాసకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ కొల్లి కృష్ణచైతన్య వైద్య సేవలు అందజేశారు. 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందజేశారు. కేజీఎఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ, నార్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం జరిగింది. వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో టీడీపీ సీనియర్ నాయకుడు కొల్లి బ్రహ్మయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గట్టుపల్లి బ్రహ్మయ్య, మండల పార్టీ అధ్యక్షుడు బంగారుపల్లి విశ్వేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, పాల్గొన్నారు. వీరితో పాటు బీసీ సెల్ అధ్యక్షుడు సబవేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వేముల బాలు, నరసింహారావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు మడకా శివప్రసాద్, టీడీపీ జిల్లా కార్యదర్శి అల్లంశెట్టి మోహనరావు, రాష్ట్ర టీడీపీ మహిళా అధికార ప్రతినిధి కనుమూరి లక్ష్మి, రొంపిచర్ల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాడిపర్తి సురేష్, షాదీఖానా చైర్మన్ రెహమాన్, క్లస్టర్ ఇన్‌చార్జి వాసిరెడ్డి రవీంద్ర, మక్కెన ఆంజనేయులు, మూడో వార్డు అధ్యక్షుడు సయ్యద్ భాష, సెక్రటరీ అర్జున్, ఎస్‌కే సుభాని, లింగంగుంట్ల సొసైటీ వైస్‌చైర్మన్ భాషా, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు మస్తాన్‌బీ, టీడీపీ అధ్యక్షుడు మస్తాన్‌వలి, జంగాల వెంకటేశ్వర్లు, ఎస్ఎన్ఎస్ బుజ్జి, తెలుగు యువత అధికార ప్రతినిధి రఫీ, మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వంకాయలపాటి రవి, ఎస్ఎన్ఎస్ జానీ, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ మాబు, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడు హనుమత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


వైద్య సేవలు అందజేస్తున్న డాక్టర్ కొల్లి కృష్ణచైతన్య

నిమజ్జనోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

రొంపిచర్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రొంపిచర్లలో శనివారం రాత్రి జరిగిన నిమజ్జనోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుడి విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద ఉన్న వినాయకుని విగ్రహం వద్ద ఉంచిన లడ్డూను అజయ్‌రెడ్డి రూ.72 వేలకు, మరొక లడ్డూను పల్లెల కోటిరెడ్డి రూ.35వేలకు వేలంలో దక్కించుకున్నారు.

ఎరువుల అధిక ధరలకు విక్రయిస్తే

డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తాం

● జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు

రొంపిచెర్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలో డీలర్లు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే రసాయనిక ఎరువుల చట్టం 1985 ప్రకారం కఠినచర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.జగ్గారావు హెచ్చరించారు. ఆదివారం జగ్గారావు రొంపిచర్ల మండలం మాచవరం గ్రామాన్ని సందర్శించారు. ప్రస్తుతం ఉన్న పంటలను పరిశీలించిన డీఏవో రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఎరువుల పరిస్థితులపై రైతులకు ప్రతి రైతుకు చిన్న సన్న కారు గ్రాస్ రూట్ లెవెల్‌లో అందుతున్నాయా లేదా అని నేరుగా రైతులను అడిగి తెలుసుకున్నారు. మాచవరం గ్రామంలోని ఎరువుల దుకాణం తనిఖీచేసి ప్రతి రైతుకు డీబీటీ ద్వారా ఎరువులు అందజేయాలని సూచించారు. రసాయన ఎరువులు ఎంఆర్పీ కంటే రైతులకు ఎక్కువ అమ్మినట్లయితే ఎరువులు చట్టం 1985 ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటూ లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివలలిత, ఏఈవో బ్రహ్మయ్య, వెంకటరావు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.


మూసివేసిన నందికుంట విఘ్నేశ్వరస్వామి ఆలయం

చంద్రగ్రహణంతో ఆలయాల మూసివేత

నాదెండ్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకొని ఆలయాలను మూసివేశారు. ఆయా గ్రామాల్లోని దేవాలయాలతో పాటు బొడ్డు రాయిలను కూడా చీరలతో మూసివేశారు. ఆలయాలను సోమవారం ఉదయం మళ్ళీ తెరుస్తారని ఆయా దేవాలయాల నిర్వాహకులు తెలిపారు.


కోటప్పకొండ గిరిప్రదక్షిణ మార్గంలో దాతలు ఏర్పాటుచేసిన అల్పాహారంను సీకరిస్తున్న భక్తులు

కోలాహలంగా కోటప్పకొండ గిరి ప్రదక్షిణ

● భక్తులకు అల్పాహారం ఏర్పాటు

కోటప్పకొండ (నరసరావుపేట రూరల్), సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిదిలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా కోటప్పకొండ గిరి ప్రదక్షిణ చేసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆదివారం తెల్లవారుజామునుంచే భక్తులు గిరిప్రదక్షణను ప్రారంభించారు. గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు సంతమాగులూరు మండలం గురిజేపల్లి గ్రామానికి చెందిన చెరుకూరి నాగరాజు, విజయలక్ష్మి దంపతులు భక్తులకు అల్పాహారం అందజేశారు.

ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

● అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్యలకు సత్కారం

చిలకలూరిపేట, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక జీవీ ఐఐటీ పాఠశాలలో ఆదివారం గ్రాండ్ పేరెంట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వారింట్లో పెద్దలను గౌరవించుకోవాలని, ఉమ్మడి కుటుంబ వ్యవస్థను కొనసాగించి భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రాణ ప్రతిష్ఠ చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పారేపల్లి ఉదయ్‌కుమార్, ప్రిన్సిపాల్ దేవులపల్లి ఫణికుమార్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు వారి మనవడు, మనవరాళ్ళతో గల అనుబంధాలను, ఆప్యాయతలను అందరితో పంచుకునే సమయంలో కొందరు భావోద్వేగానికి లోనవటం పలువురి కంటతడి పెట్టించింది. కార్యక్రమంలో అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్యలను మనవళ్ళు, మనవరాళ్ళు సంప్రదాయబద్ధంగా సన్మానించి, వారి పాదాలకు పూలతో పూజచేసి వారి ఆశీస్సులు అందుకున్నారు.


సాగులో ఉన్న మొక్కజొన్న పంట

మొక్కజొన్న సాగువైపు రైతుల మొగ్గు

నాదెండ్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల రైతులు మొక్క జొన్న సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. గత ఏడాది మొక్కజొన్న దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో పాటు ఆశించిన స్థాయిలో ధర లభించటంతో రైతులకు లాభాలు మిగిలాయి. ఈ క్రమంలో ఈ రబీలో విస్తీర్ణం రెట్టింపు కానున్నది. గత ఏడాది మిర్చిలాంటి వాణిజ్య పంటలు వేసిన రైతులు ధరలు లేక దిగాలుపడ్డారు. అదే గత ఏడాది రబీలో సుమారు రెండు వేల ఎకరాల్లో మొక్కజొన్నను సాగుచేశారు. ఎకరాకు 40నుంచి 50 క్వింటాళ్ళ వరకు దిగుబడులు సాధించారు. క్వింటాకు రూ.2వేలకు పైగా ధర లభించటంతో పెట్టుబడులు పోగా రైతులకు లాభాలు దక్కాయి. ఈ క్రమంలో ఈ ఖరీఫ్‌లో సుమారు రెండు వందల హెక్టార్లలో మొక్క జొన్నను సాగుచేశారు. రబీలో సాగు చేపట్టేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఈ రబీలో సుమారు ఐదు వేల ఎకరాల్లో మొక్క జొన్న సాగు చేపట్టవచ్చని అంచనా వేస్తున్నారు.

అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఈపూరు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఈపూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని బొల్లాపల్లి, ఈపూరు మండలాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకురాలు పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో మాధవి తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు ఈపూరు మండలం కొచ్చెర్ల (ఎస్సీ), సహాయకురాలు (బీసీ), అంగలూరు మెయిన్ (జనరల్), వనికుంట సహాయకురాలు (బీసీ-డీ), బొల్లాపల్లి మండలం అంగన్వాడీ కార్యకర్త (బీసీ-బీ) కేంద్రాలలో ఉన్న ఖాళీలను అర్హతను బట్టి భర్తీ చేయడం జరుగుతుందన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. స్థానికులై ఉండాలి. వయస్సు 21-35 సంవత్సరాలు ఉండాలి. ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5గంటలకు దరఖాస్తులు కార్యాలయంలో అందజేయాలన్నారు.